

# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 2 | అక్టోబర్ | 2025 | పేజీలు : 17









# నేడు విజయదశమి

## చెడు పై మంచి గెలిచిన రోజు

## శమీ పూజకు ఏర్పాట్లు

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 01, మేజర్ న్యూస్:** చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి. దీనినే దసరా పండుగగా జరుపుకుంటారు. ఈ పండుగను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురువారం జరుపుకోనున్నారు. దసరా రోజున జమ్మి వృక్షానికి పూజలు చేసి పాల పిట్టను దర్శనం చేసుకుంటే శుభాలు కలుగుతాయన్నది భక్తుల నమ్మకం.

బతుకు దెరువు కోసం, ఉద్యోగాల కోసం నగరాలు, పట్టణాలు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారంతా పండుగ నేపథ్యంలో ఊళ్ల కు చేరుకున్నారు. దీంతో పల్లెలకు జన కళ వచ్చింది. దసరా పండుగ మిగతా 2లో..

### రాజకీయ పరిజ్ఞానం లేని వారు

## తప్పుడు ప్రచారం చేస్తున్నారు


- జిల్లాలో ప్రతీ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

- రాష్ట్ర మంత్రి సీతక్క




2 లో

## మహిషాసురమర్ధినిగా శ్రీ భద్రకాళి అమ్మవారు



3 లో




# నేడు విజయదశమి



మొదటి పేజీ తరువాయి.. పూట కొత్త దుస్తులు ధరించి పాల పిట్ట ను చూడడానికి పచ్చిన పొలాల వెంట వెళ్లారు. పాల పిట్ట ను దర్శించుకున్న తరువాత ఆలయాలకు వెళ్లి పూజలు చేసి తమకు అన్ని విజయాలు వరించేలా చూడాలని ప్రార్థిస్తారు. స్నేహితులు, బంధువులు కలిసి బంగారం (జమ్మి ఆకు)ను పంచుతూ ఆలయ్ బలాయ్ తీసుకొని అందరం అనందంగా , సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటారు.

### వాహన పూజలు...

దసరా పండుగ రోజు ఆలయాలకు వెళ్లి దర్శనం చేసుకుంటారు. పండుగ సందర్భంగా ఆయుధ పూజలాగే వాహన పూజలు చేయడం అనవాయితీగా వస్తుంది. దీంతో వాహనాలను శుభ్రంగా కడిగి పూలతో ముస్తాబు చేసి ఆలయాల వద్ద పూజలు చేయిస్తారు.ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తుండడంతో ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి.

### పాల పిట్ట దర్శనం, శమీ పూజ....

దసరా పండుగ రోజు సాయంత్రం పాల పిట్ట ను చూస్తే శుభం కలుగుతుందని నమ్మకం ఉంది. అదేవిధంగా విజయదశమి రోజు శమీ దర్శనం కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు చేశారు. అగ్నిని శమింప చేయడానికి ఉపయోగించిన వృక్షమే శమీ వృక్షం. అటువంటి శమీ వృక్షం వద్ద కు విజయదశమి నాటి సాయంత్రం చేరుకుని ప్రదక్షిణలు చేసి ఆకుని తీసుకుని వచ్చి పెద్ద వారికి ఇచ్చి వారికి పాదాభినందనం చేసి అశీర్వాదం తీసుకుంటారు.

# రాజకీయ పరిజ్ఞానం లేని వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారు

## జిల్లాలో ప్రతీ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి రాష్ట్ర మంత్రి సీతక్క

ములుగు రూరల్, అక్టోబర్ 1, మేజర్ న్యూస్ సూర్య : స్థానిక సంస్థల ఎన్నికలపై రాజకీయ పరిజ్ఞానం లేని వారు తప్పుడు ప్రచారం చేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నిలిచే ప్రతీ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. బుధవారం ములుగు మండలం ఇంచర్లలోని ఎంఆర్ గార్డెన్స్ లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. పార్టీ క్యాడర్ ను గెలిపించుకునే బాధ్యత ఆయా





మండలాల్లోని నాయకులదేనన్నారు. తాను ఎప్పుడూ రాజకీయం చేయనని, అదే పరిస్థితి ఉంటే తనను జనం ఆదరించేవారు కాదన్నారు. తప్పుడు ప్రచారాలు మానుకొని జనం కోసం పనిచేయాలని పార్టీల నాయకులను పరోక్షంగా హెచ్చరించారు. రిజర్వేషన్ల ప్రకారం పార్టీ కోసం కష్టపడ్డ వారికే అవకాశాలు వస్తాయన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జిల్లా అభివృద్ధి గురించి ప్రతీ ఒక్కరికి వివరించాలని, కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని నాయకులకు మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, కాంగ్రెస్ ములుగు మండల అధ్యక్షుడు ఎండీ.చాంద్ పాషా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, సీనియర్ నాయకులు చల్ల నారాయణ రెడ్డి, కొత్తగూడెం మండల అధ్యక్షుడు సారయ్య, ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అధిక లాభం ఆశ చూపి కోట్లల్లో దోచేస్తున్న ముఠా అరెస్ట్

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 01, మేజర్ న్యూస్ : పెట్టిన పెట్టుబడికి అధిక మొత్తంలో లాభం ఆశ చూపిస్తూ ప్రజల నుండి కోట్ల రూపాయలను దోచేసిన నలుగురు సభ్యుల ముఠాను టాస్క్ ఫోర్స్, పాలకుర్తి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి 5లక్షల92వేల రూపాయలతో పాటు, 684.5 గ్రాముల బంగారు నాణాలు,150 గ్రాముల బంగారు ఆభరణాలు,ఒక కారు సెల్ ఫోన్లు, ల్యాప్ టాప్, రసీదు పుస్తకాలు, క్యాష్ కౌంటింగ్ మిషన్, చెక్ బుక్స్, స్టాంప్స్ తో పాటు పొలాలు, ఇంటి స్థలాలకు సంబంధించిన పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితులు తెప్పాలి సైదులు స్వగ్రామం గడ్డి పల్లి, సూర్యాపేట జిల్లా. ప్రస్తుత నివాసం పాలకుర్తి మండల కేంద్రం జనగామ జిల్లా, మనుబోతుల రామకృష్ణ ,నందిగామ, కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత నివాసం పాలకుర్తి మండల కేంద్రం, జనగామ జిల్లా, పొడిల సురేష్ కుమార్, స్వగ్రామం పెన్ పహాడ్, సూర్యాపేట జిల్లా, ప్రస్తుత నివాసం, పాలకుర్తి, జనగామ జిల్లా, పొడిల శ్రీధర్, స్వగ్రామం హుజూర్ నగర్, సూర్యాపేట జిల్లా, ప్రస్తుత నివాసం పాలకుర్తి, జనగామ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్ట్ చేసిన ముఠాలోని ప్రధాన నిందితుడు తెప్పాలి సైదులు తన భార్య నారాయణమ్మ పేరు మీద హెబ్సిబా పేరుతో ఒక సంస్థను 2023 సంవత్సరంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రధాన నిందితుడు 2024 సంవత్సరంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అధిక లాభాలు ఆశ చూపిస్తూ చీటీ వ్యాపారాన్ని ప్రారంభించినట్లు




పేర్కొన్నారు. చిట్టీ లో చేరే వారు ముందుగా ఆరు వేల రూపాయలను చెల్లించాల్సి ఉంటుందని, సభ్యులు చెల్లించిన డబ్బులో నాలుగు వేలు తన వద్దనే డిపాజిత్ చేసుకొని మిగితా రెండు వేల రూపాయలు సభ్యులకు ఈ సంస్థపై నమ్మకం కలిగేందుకు సభ్యులకు రెండు వేల రూపాయల విలువ వస్తువులను అందజేస్తాడన్నారు. వాస్తవంగా ఈ వస్తువుల విలువ కేవలం మూడు వందలు మాత్రమే ఉంటుందని తెలిపారు. సంస్థ లో ఒక సభ్యుడు



ఎన్ని సభ్యత్వాలైన పొందవచ్చునని ఇందులో జాయిన్ అయిన ప్రతి సభ్యుడికి నెలకు వెయ్యి రూపాయల చొప్పున 20 నెలల పాటు డబ్బు ను తిరిగి అందజేసేవాడని తెలిపారు. ప్రధాన నిందితుడు మిగితా నిందితులతో కలసి గ్రామాల్లో ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని సుమారు 28, 493 సభ్యత్వాలను నమోదు చేసుకోవడంతో పాటు వీరి నుండి 4వేల రూపాయల చొప్పున మొత్తం 11 కోట్ల39 లక్షల రూపాయలు ప్రజల డబ్బు ను తన వద్దనే భద్రపరుచుకొని వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అంతే కాకుండా నిందితుడు సభ్యులకు కేవలం మూడు వందల రూపాయల విలువ వస్తువులను అందజేయడం ద్వారా మరో4కోట్ల 84 లక్షల రూపాయలను మోసం చేసినట్లుగా పోలీసుల దర్యాప్తు లో నిర్ధారణ అయింది. ముఖ్యంగా ప్రజలు అత్యాశతో ఈ సంస్థ లో లక్షల్లో పెట్టుబడి కూడా పెట్టడం జరిగిందన్నారు. ఈ సంస్థపై పోలీసులకు పలు ఫిర్యాదులు రావడంతో పాటు ఈ ముఠా సభ్యులు



ప్రజల సొమ్ము తో తప్పించుకొని పారిపోయే ప్రమాదాన్ని గుర్తించిన పోలీసులు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకొని విచారించగా ఈ ముఠా పాల్పడే మోసం పోలీసులకు వెల్లడించడంతో పాటు ఈ ముఠా వసూల్ చేసిన డబ్బు 17 బ్యాంకుల్లో జమ చేసినట్లుగా గుర్తించిన పోలీస్ అధికారులు, 5కోట్ల 48 లక్షల, 64 వేల రూపాయలకు సంబంధించి ఎలాంటి లావా దేవీలు జరగకుండా బ్యాంక్ ఖాతాలను నిలిపివేయడం జరిగిందన్నారు.ప్రధాన నిందితుడు పై గతంలో మెదక్, సూర్యాపేట జిల్లాలతో పాటు ఇల్లందు, ఎల్. బి నగర్ పోలీస్ స్టేషన్ల లో సుమారు పదికి పై గా చీటింగ్ కేసులు ఉన్నట్లు వరంగల్ సీపీ వెల్లడించారు. ఈ సందర్భంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ప్రజలు అధిక మొత్తం లో లాభం వస్తున్నదని బోగస్ కంపెనీలను నమ్మి ఎక్కువ మొత్తం లో డబ్బులు జమ చేస్తే ఎప్పుడో ఒకప్పుడు ఆ కంపెనీ బోర్డ్ తిప్పేస్తారు అప్పుడు మొత్తం నష్టపోతారని తెలిపారు. ఇటువంటి మోసాగాళ్ల మాటలు నమ్మకుండా డబ్బులు పెట్టుబడి పెట్టేముందు జాగ్రత్తగా ఆలోచించాలని , తక్కువ సమయం లో ఎక్కువ లాభం వస్తున్నదని చెబితే ఎవరు నమ్మవద్దని సీపీ ప్రజలకు సూచించారు. ముఠా పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, వర్ధన్న పేట, టాస్క్ ఫోర్స్ ఏసీపీ నర్సయ్య, మధుసూదన్, టాస్క్ ఫోర్స్ ఇన్స్ స్పెక్టర్ పవన్, పాలకుర్తి సిఐ జానకీరాం రెడ్డి, పాలకుర్తి ఎస్. ఐ, టాస్క్ ఫోర్స్ ఎస్. ఐ వంశీ కృష్ణ, దిలీప్ తో పాటు టాస్క్ ఫోర్స్ మరియు పాలకుర్తి పోలీస్ సిబ్బంది ని పోలీస్ అధికారులను సీపీ అభినందించారు.

# కోట గుళ్ళ లో వైద్య కళాశాల ప్రొఫెసర్ దంపతుల పూజలు



గణపురం, రూరల్ అక్టోబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం జగిత్యాల వైద్య కళాశాల ప్రొఫెసర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ






అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## మహిషాసురమర్ధినిగా శ్రీ భద్రకాళి అమ్మ వారు



హనుమకొండ, అక్టోబర్ 01, మేజర్ న్యూస్, మహిషాసుర మర్ధినిగా శ్రీ భద్రాకాళి అమ్మ వారు బుధవారం భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ భద్రకాళి దేవస్థానంలో భద్రకాళి దేవిశర్నవరాత్ర మహోత్సవాలు బుధవారం నాటికి పదవ రోజు కు చేరుకున్నాయి. ఉదయం 4 గంట లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని మహిషాసుర మర్ధినిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# పంట నష్టంపై సూర్య కథనానికి కదిలిన యంత్రాంగం

### పంటలను క్షేత్ర పరిశీలన చేసిన మండల వ్యవసాయ అధికారి

కన్నాయిగూడెం, అక్టోబర్ 01(మేజర్ న్యూస్ సూర్య ): గత వారంలో కురిసిన భారీ వర్షాలకు గోదావరి ఉప్పొంగి కన్నాయిగూడెం మండలంలోని పలు గ్రామాల్లో గోదావరి బ్యాక్ వాటర్ రావడంతో కొన్ని వందల ఎకరాల్లో వేసిన వరి, మిర్చి పంటలు పూర్తిగా మునిగిపోయాయి. రైతుల సమస్యను మేజర్ న్యూస్ సూర్య ప్రతినిధి తమ వార్తా కథనంతో జిల్లా కలెక్టర్ మరియు మండల వ్యవసాయశాఖ అధికారులకు తెలియజేయడం జరిగింది. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం రోజున మండల వ్యవసాయశాఖ అధికారి ముంజ మహేష్ తమ సిబ్బందితో కలిసి సింగారం, గూర్రేవుల,





6 ఉమ్మడి వరంగల్ సూర్య

ఉధృతంగా సమ్మక్క బ్యారేజ్ వద్ద గోదావరి


బ్యాక్ వాటర్ తో నీట మునిగిన మిర్చి పంటలు

నీట మునిగిన మిర్చి పంటలు

రాజన్న పేట, వెంకట్రాజ్ పల్లి గ్రామాల్లో గోదావరి బ్యాక్ వాటర్ లో మునిగిన వరి, మిర్చి పంటలను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. అనంతరం మండల వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ సింగారం, గూర్రేవుల, రాజన్నపేట లక్ష్మి పురం, రాంపూర్, గంగూడెం గ్రామాల్లోని శివారు ప్రాంతాల్లో 180 ఎకరాల్లో మిర్చి మరియు 83 ఎకరాల్లో వరి పంట నష్టం వాటిల్లినట్లు సర్వే చేసిన ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఏఈఓ కళ్యాణి, రైతులు మాదాసు దుర్గా ప్రసాద్, బొగ్గుల నాగేశ్వర్ రావు, ఆకుతోట మొండయ్య, మంగళారపు సత్యం ,చికరమారి అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.







## ములుగులో నేడు రావణాసుర వధ

**25ఏళ్లుగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు**

**హాజరుకానున్న రాధామనోహర్ దాస్ స్వామీజీ**

**ఏర్పాట్లు పూర్తి**

ములుగు టౌన్, అక్టోబర్ 1 మేజర్ న్యూస్ సూర్య : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ములుగులో ధర్మజాగరణ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే రావణాసురవధకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 25 సంవత్సరాలుగా ఈ వేడుకలు నిర్వహిస్తుండగా ఈ వేడుకల్లో సిల్వర్ జుబ్లీ చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతీ ఏటా ఏదో ఒక కొత్త ఆలోచనతో ప్రజలు, భక్తులకు మంచి తత్వం అందించే లక్ష్యంతో ఈ వేడుకలు చేపడుతున్నారు. 25ఏళ్ల క్రితం ప్రతీ దసరాకు సమూహాలు, వర్గాల మధ్య గొడవలు జరిగేవని, రావణాసురవధ కార్యక్రమం ప్రారంభం నుంచి ఇప్పటివరకు దసరా రోజు గొడవలు తగ్గినట్లు పలువురు వాపోతున్నారు. గురువారం ములుగులోని సాధన ఉన్నత పాఠశాల ఆవరణలో సాయంత్రం జరిగే రావణాసురవధ కార్యక్రమానికి భగవత్ గీత ప్రచారకులు శ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీ హాజరు కానున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంద్రకోట కుమార్ తెలిపారు. ఈ వేడుకల్లో మల్లెపందిరి, ఫైర్ వర్క్స్, నాగుపాము బుసలు కొట్టుట, శాస్త్రీయ, జానపద నృత్యాలు, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలకు ఆహ్లాదాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. గతంలో పలువురు పారిశుధ్య కార్మికులు, ములుగు జిల్లా సాధన ఉద్యమకారులు, వివిధ సేవాకార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యులను సన్మానించగా ఈ సారి సమాజహితం కోసం పాటుపడుతన్న వారిని గుర్తించి వారికి సన్మానం చేయనున్నామని కుమార్ తెలిపారు. సుమారు 8వేల మంది హాజరవుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా నిర్వహించే ఈ రావణాసురవధ కార్యక్రమాన్ని అన్నివర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రాజేందర్, రాజ్ కుమార్, సురేష్, రమేష్, శివాజీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు మంజూరు



### మారనున్న మున్సిపాలిటీ రూపురేఖలు

### త్వరితగతిన తగు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ సూర్య జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 01, మేజర్ న్యూస్ : రానున్న రోజుల్లో ఘనపూర్ మున్సిపాలిటీ రూపురేఖలు మారనున్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిన నేపథ్యంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం సంబంధిత అధికారులతో కలెక్టరెట్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్₹ మాట్లాడుతూ ఘనపూర్ మున్సిపాలిటీ కార్యాలయ భవనం, టౌన్ హాల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సెంట్రల్ లైట్,సిసి రోడ్లు, డ్రైన్లు, వైకుంఠ దామం, జంక్షన్ అభివృద్ధి పనులు,రోడ్డు వెడల్పు వంటి పనులకు 50కోట్ల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ క్రమం లో అభివృద్ధి పనులకు సంబందించిన అంచనాలను తొందరగా తయారు చేయాలని రెవిన్యూ, మున్సిపల్, ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు డ్రైనిజీ వ్యవస్థ ,తాగు నీరు, సెంట్రల్ లైటింగ్ పనులను అంచనా వేసి టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.వెజ్, 



నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటు కు స్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులను సంప్రదించి పూర్తి వివరాలు గల నివేదికను త్వరగా సమర్పించాలని ఘనపూర్ తహసీల్దార్ ని కలెక్టర్ ఆదేశించారు సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ లు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు,ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్టోబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల ప్రక్రియ ను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణ కొరకు నియమించిన జోనల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు అంకుటిత దీక్షతో, చట్టబద్ధంగా, చురుకైన ధోరణితో సిబ్బంది పనిచేయాల్సిన అవసరముందని కలెక్టర్ పేర్కొన్నారు.ఎన్నికల సంఘం నియమావళిని,నిబంధనలను ఆకలింపు చేసుకొని సంబంధిత విషయాలపై





సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. జోనల్ అధికారులు వారి పరిధిలో పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను వెంటనే సందర్శించి ఫర్నిచర్ టాయిలెట్, లైటింగ్, వెబ్ కాస్టింగ్ తదితర కనీస సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని, అదేవిధంగా రూట్ మ్యాపింగ్ చేసుకోవాలని జోనల్ అధికారులు రిటర్నింగ్ అధికారుల సమన్వయంతో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదించాలన్నారు. పోలింగ్ సిబ్బందిని సురక్షితంగా పోలింగ్ తేదీకి ఒకరోజు ముందు సాయంత్రం ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఉండేటట్లు చూస్తూ పోలింగ్ పూర్తయిన తదుపరి మెన్ అండ్ మెటీరియల్ రిసెప్షన్ సెంటర్లో సురక్షితంగా చేర్చే బాధ్యత జోనల్ అధికారులపై ఉందన్నారు. జిల్లాలోని వర్ధన్నపేట మండలంలోని శివరాంపూర్ వద్ద, పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ వద్ద, జాన్ పీరీలు తదితర ఐదు సరిహద్దు ప్రాంతాల్లో స్టాటిక్ సర్వెలెన్స్ టీములను ఏర్పాటు చేసినట్లు



తెలిపారు. అదేవిధంగా ప్రతి మండలానికి ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు పంపిణీ, మద్యం పంపిణీ, బెదిరింపులు, అక్రమ ప్రచారాలు వంటి ఉల్లంఘనలపై ఈ బృందాలు నిరంతరం నిఘా పెట్టి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు భయభ్రాంతులు లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణాన్ని కల్పించడం ప్రధాన బాధ్యత అని కలెక్టర్ గుర్తుచేశారు. ఎన్నికల విధుల్లో సడలింపు ఏమాత్రం సహించబోమని, నియమావళిని అమలులో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.అన్ని శాఖలు సమన్వయం చేసుకొని జిల్లాలో ఎన్నికలు స్వచ్ఛంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు. సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, డిబిసిడిఓ పుష్పాలత, డిప్యూటీ సీఈఓ వసుమతి, జోనల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైలెన్స్, వివిస్టీ తదితరులు పాల్గొన్నారు

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు

### జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు

### కోర్టు ఆదేశాల మేరకు మంగపేట మండలంలో ఎన్నికలు నిలిపివేత

### కమాండ్ కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్

### స్థానిక సంస్థల ఎన్నికలపై మీడియా సమావేశం

### నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 1 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిం చేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుదవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని, అదే ప్రకారం ములుగు జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో మొత్తం 9 మండలాల్లో 146 గ్రామ పంచాయతీలు,1290 వార్డులు, 87 షెడ్యూల్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 59నాన్ షెడ్యూల్ ప్రాంతంగ్రా పంచాయతీలు, జిల్లా వ్యాప్తంగా 1306 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 217 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎం.సి.సి. కోడ్ అమలులో భాగంగా 11 ఎఫ్.ఎస్.టి,06 ఎస్.ఎస్.టి. టీములను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 10 జెడ్పిటిసి స్థానాలకు 3 ఎస్టీ, 4 ఎస్సీ, 1 బీసీ, 1అన్






రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 69 ఎంపీటీసీ స్థానాల్లో 22 ఎస్టీ, 06 ఎస్సీ, 22 బీసి, 19 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 09 ఎంపీపీ స్థానాల్లో 04 ఎస్టీ , 01ఎస్సీ, 03 బీసి, 01 అన్ రిజర్వ్ క్యాటగిరిలో కేటాయించామని అన్నారు. జులై 10 వరకు నమోదు అయిన ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 110838 మహిళలు 118299 ఇతరులు 22 మంది కలిపి మొత్తం 229159, మంది ఓటు వేసే అవకాశం ఉందని, ప్రతి విడతలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్క్రూటినీ చేసిన తర్వాత అప్పీల్ కు అవకాశం కల్పించి డిస్పోజల్ కొరకు ఒక రోజు కేటాయించడం జరిగిందని, సోమవారం నుండి ఎం.సి.సి. అమలులోకి రావడం జరిగిందని, ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని, పోలీస్ బందోబస్తు కూడా తగినంతగా ఉన్నదని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు పని చేసే విధంగా కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఎన్నికల నిర్వహణపై ఎవరైనా ఫిర్యాదు చేయాలన్న పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్ కు 18004257109 ఫోన్ చేయాలని సూచించారు. ఓటర్లను భయాందోళనలకు గురి చేస్తే చర్యలు తప్పవని, పక్షపాతం లేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మీడియా ప్రతినిధులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా పంచాయతీ అధికారి దేవ రాజ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎండి. రఫిక్, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలి

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 01 మేజర్ న్యూస్: ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో, సంబంధిత నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈనెల ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలకు ఈనెల 29న షెడ్యూల్ ప్రకటించినందున ఎంపీటీసీ జడ్పిటిసి మొదటి విడత పోలింగ్ 23వ తేదీన, రెండవ విడత పోలింగ్ 27వ తేదీన నిర్వహించనున్నామన్నారు. ఓట్ల లెక్కింపు నవంబర్11 వ తేదీ ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా ఉందని, జనగామ జిల్లాలో రెండు, మూడు విడత లు మాత్రమే నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.రెండో విడత పోలింగ్ నవంబర్ 4వ తేదీ న, మూడో విడత నవంబర్ 8వ తేదీన పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా విడతల ప్రకారంగా పోలింగ్ నిర్వహించిన రోజునే ఓట్ల లెక్కింపు ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని 12 మండలాలలో ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నందున గ్రామీణ ప్రాంతాలలోనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంటుందన్నారు.జనగామ, స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉండదన్నారు.జడ్పిటిసి 12 మండలాలలో 12 స్థానాలు కాగా, ఎంపీటీసీ 134 స్థానాలకు గాను 783 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.మొదటి విడత 6 మండలాలైన దేవరుప్పల, పాలకుర్తి, కొడకండ్ల, లింగాల ఘనపూర్, చిల్పూర్, ఘన్పూర్ స్టేషన్ లలో 70 ఎంపీటీసీ స్థానాలకు 417 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.రెండవ విడతలో 6 మండలాలైన బచ్చన్నపేట, జనగామ నర్మెట్ట ,తరిగొప్పుల రఘునాథపల్లి, జాఫర్ ఘడ్ మండలాలకు 64 ఎంపీటీసీ స్థానాలకు గాను 366 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నవంబర్ 4వ తేదీన నిర్వహించే పోలింగ్ కు 6 మండలాలైన దేవరుప్పల, పాలకుర్తి, కొడకండ్ల ,లింగాల ఘనపూర్ చిల్పూర్ ఘన్పూర్ స్టేషన్ లలోని 144 గ్రామపంచాయతీలోని 1310 వార్డులకు, అదేవిధంగా నవంబర్ 8వ తేదీన పోలింగ్ నిర్వహించే ఆరు మండలాలైన బచ్చన్నపేట, జనగామ, నర్మెట్ట, తరిగొప్పుల, రఘునాథపల్లి, జాఫర్గడ్ మండలాలలోని 136 గ్రామపంచాయతీలోని 1224 వార్డులకు పోలింగ్ జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 4,01,496 ఓటర్లు ఉన్నారని అందులో మహిళలు 2,02,963 ఓటర్లు ఉండగా పురుషులు 1,98,525 ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి మండలానికి ఎఫ్. ఎస్. టి. బృందం ఏర్పాటు, జోనల్ అధికారులుగా 41 మందిని నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో నాలుగు లక్షల 83 వేల 231 బ్యాలెట్ పేపర్లు అవసరం ఉండగా ఐదు లక్షల 756 బ్యాలెట్ పేపర్లు ఉన్నాయన్నారు. బ్యాలెట్ బాక్సులు ఉన్నాయని సిబ్బంది కి ఎన్నికల విధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.సమావేశాల నిర్వహణ కొరకు, ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రణ, ర్యాలీల నిర్వహణ కొరకు ముందస్తు అనుమతి పొందాలన్నారు.పోలింగ్ నిర్వహణలో పాల్గొనే వివిధ పార్టీల ఏజెంట్ లు గుర్తింపు కార్డులు పొందాలన్నారు.ఎన్నికలను సజావుగా జరిగేందుకు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలన్నారు. అఖిలపక్ష పార్టీ ప్రతినిధుల సమావేశంలో కాంగ్రెస్ బృంగి నుండి భాస్కర్, బి.ఆర్.ఎస్ నుండి రావెల రవి, సిపిఎం నుండి జోగు ప్రకాష్, బి .ఎస్ .పి తాండ్ర అఖిల్, బి.జె.పి. జగదీష్, జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత, జిల్లా పంచాయతీ అధికారిణి స్వరూప, ఎన్నికల నోడల్ అధికారులు విక్రమ్ కుమార్, చంద్రశేఖర్, వెంకటరెడ్డి,రఘు, కలెక్టర్ కార్యాలయ ఏవో శ్రీకాంత్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉర్సు రంగాలీల మైదానంలో జరిగే దసరా ఉత్సవాల రోజున ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ, అక్టోబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: ఉర్సు రంగాలీల మైదానంలో జరిగే దసరా ఉత్స వాల సందర్భంగా నేడు(గురువారం) మధ్యాహ్నం 3 గంటల శుక్రవారం ఉదయం 5 గంటల వరకు ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ తెలిపారు.ఖమ్మం నుండి వరంగల్ మీదుగా కరీంనగర్, హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలు పున్నేలు క్రాస్ నుండి ఐనవోలు ఆర్చ్,వెంకటా పురం, కరుణాపురం మీదుగా వెళ్లాలన్నారు. కరీంనగర్ నుండి ఖమ్మం వెళ్ళవలసిన వాహనాలు కొత్తపేట, ఎనుమముల, లేబర్ కాలనీ, తెలంగాణ జంక్షన్, ఫోర్ట్ రోడ్ జంక్షన్ మీదుగా వెళ్లాలని పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్ళవలసిన వాహనాలు కరుణాపురం, వెంకటాపురం, ఐనవోలు, పున్నేలు క్రాస్ నుండి వెళ్లాలని తెలిపారు. హన్మకొండ హంటర్ రోడ్ నుండి ఉర్సు గుట్టకు వచ్చే వాహనాలు కొలంబో హాస్పిటల్, బిఆర్ నగర్ ఎదురుగా గానుగ ఆయిల్ పాయింట్ దగ్గర,ఆకుతోట ఫంక్షన్ హాల్,నాని గార్డెన్ ₹మరియు జె ఎస్ ఎం స్కూల్ నందు వాహనాలను పార్కింగ్ చేయాలన్నారు.కడిపికొండ నుండి వచ్చే వాహనాలు భారత్ పెట్రోల్ పంపు దగ్గర పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్టీవోజంక్షన్ నుండి వచ్చే వాహనాలు, లష్మీ ఫంక్షన్ హాల్ ఒపెన్ ప్లేస్, తాళ్ల పద్మావతి కాలేజ్ దగ్గర పార్కింగ్ చేయాలన్నారు. కరీమాబాద్ నుండి వచ్చే వాహనాలు భీరన్న గుడి దగ్గర పార్కింగ్ చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.



## జిల్లా ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్టోబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని ఆకాంక్షించారు. దుర్గాదేవి కృపతో అందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని, ఈ దసరా అందరికీ విజయాలను చేకూర్చాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## దసరా పండుగ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### స్టేషన్ ఘనపూర్ సీఐ వేణు



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 01,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలం దరూ దసరా పండుగను శాంతి యుత వాతావరణంలో జరుపుకో వాలని స్టేషన్ ఘనపూర్ సీఐ వేణు అన్నారు. బుధవారం సీఐ మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి గొడవలు లేకుండా జరుపుకోవాలన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున ప్రతి ఒక్కరు సంతోషంతో పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు.

## బొమ్మకంటి రవి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్



కొత్తపల్లిగోరి (రేగొండ), అక్టోబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య): కొత్తపల్లిగోరి మండలం నిజాంపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మకంటి రవి కుటుంబాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు (జీఎస్సార్) బుధవారం పరామర్శించారు. ఇటీవల రవి తల్లి బొమ్మకంటి ఎల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందగా, దినకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎల్లమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఎల్లవేళలా రవి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ వెంట కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, ఆర్ఎన్ఆర్, సుదనబోయిన ఓం ప్రకాష్ పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### దశదిన కర్మ కార్యక్రమంకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



కన్నాయిగూడెం, అక్టోబర్ 01(మేజర్ న్యూస్ సూర్య ): బుధవారం రోజున మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మరియు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు (పండు)తండ్రి కర్రీ నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం రోజున వారి సొంత గ్రామం రాజపేటలో దిశదిన కర్మ కార్యక్రమం ఉండగా కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేర్ప పగిడయ్య, ఎస్టీ ఎస్సీ జిల్లా కమిటీ మెంబెర్, సునార్కని రాంబాబు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటిరాజబాబు, యూత్ అధ్యక్షులు బోట నగేష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు యాకుబ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కోడె తిరుపతి, శోభన్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# దుర్గామాత శోభాయాత్ర

తరిగొప్పుల అక్టోబర్ 1 మేజర్ న్యూస్ సూర్య : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం రోజు ముగియడంతో అమ్మవార్ల విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు దుర్గామాత గత తొమ్మిది రోజులుగా అంగరంగ వైభవంగా పూజలందుకొని బుధవారం సాయంత్రం నిమజ్జనానికి తరలి వెళ్లారు పూజ అనంతరం మహిషాసుర మర్ధన తరిగొప్పుల ఎస్సై గుగులోతు శ్రీదేవి హాజరై మహిషాసుర మర్దన కార్యక్రమాన్ని ప్రారంభించారు అర్చకులు చెప్పాల సతీష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవార్లకు యధా శక్తిగా ఉత్తర పూజలు జరిపారు పూజల అనంతరం అమ్మవారికి కట్టిన చీరలు లడ్డూలు నోటుబుక్కులను వేలం వేశారు దుర్గాదేవి రోజుకు ఒక రూపంలో భక్తులకు దర్శనమిస్తూ పూజలు అందుకున్నారు దుర్గాదేవి భక్తులకు కుంకుమ పూజలు అర్చనలు, హోమాలు అన్నదానాలను దుర్గాదేవి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు శోభాయాత్ర నిర్వహిస్తుండగా దారి పొడువున భక్తులు మంగళహారతులు కొబ్బరికాయలు, నైవేద్యాలు సమర్పించి తమ కోరికలను నెరవేరాలని భక్తులు భక్తి పారవశంలో భజనలు నృత్యాలు చేస్తూ జై భవాని జై భవాని అంటూ ర్యాలీగా నిమజ్జనానికి తరలి వెళ్లారు దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు దారి పొడవున అమ్మవారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శ్రీదేవి బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో చెప్పాలా సోమేశ్వర శర్మ బృంగి పరమేశ్వర్ బృంగి శివాజీ దుర్గామాత కమిటీ చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులు అరెస్టు

### అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### వర్ధన్నపేట సిఐ కొమ్మూరి శ్రీనివాస్

రాయపర్తి అక్టోబర్ 1 మేజర్ న్యూస్ సూర్య : మోటార్ సైకిల్ పై గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులు పట్టుబడ్డ సంఘటన మండల కేంద్రంలో బుధవారం చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కేశపురం గ్రామానికి చెందిన చిలుముల్ల భరత్ జోగు కార్తీక్ కొండూరు గ్రామానికి చెందిన రాపోలు రమేష్ అనే యువకులు ఒకే ద్విచక్ర వాహనంపై వరంగల్ -ఖమ్మం జాతీయ రహదారిపై మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా అనుమానించిన పోలీసులు ఎస్సై ముత్యం రాజేందర్ ఆధ్వర్యంలో యువకులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద సుమారు 180 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించారు వెంటనే యువకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు యువకుల వద్ద మూడు సెల్ ఫోన్లు,ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ కొమ్మూరి శ్రీనివాసరావు ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు.

### అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు



ఎవరైనా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వర్ధన్నపేట సీఐ కొమ్మూరి శ్రీనివాసరావు అన్నారు బుధవారం మండల కేంద్రంలో ని యువకుల వద్ద గంజాయి దొరకడంతో విషయం తెలుసుకున్న వర్ధన్నపేట సిఐ శ్రీనివాసరావు స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి గంజాయితో పట్టుబడ్డ యువకుల వివరాలను వారు పట్టుబడ్డతీరును ఎస్సై రాజేందర్ ద్వారా తెలుసుకున్నారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత గంజాయి మత్తులో పడి తమ యొక్క విలువైన జీవితాలను ఆగం చేసుకోవద్దు అన్నారు తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి యొక్క నడవడికలను చేస్తున్న పనులను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు ఎవరైనా ప్రభుత్వ వ్యతిరేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు అనుమనాస్పద వ్యక్తులు కనబడినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# సిజిఈహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన ఎంపీ కడియం కావ్య, కలెక్టర్ స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ , అక్టోబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం వరంగల్ జిల్లాకు మంజూరైన సిజిఈహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ భవనం కోసం పలు ప్రభుత్వ కార్యాలయాలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ బుధవారం పరిశీలించారు. ముందుగా హనుమకొండలోని కుడా కార్యాలయంలోని భవనాలను పరిశీలించి వాటి వివరాలను ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేయూ క్రాస్ రోడ్డు సమీపంలోని సెంట్రల్ డ్రగ్ స్టోర్ భవనాన్ని పరిశీలించారు. అదేవిధంగా కాజీపేట లోని మున్సిపల్ కార్యాలయంలోని గదులను ఎంపీ, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లు పరిశీలించి డిప్యూటీ కమిషనర్ రవీందర్ ను మున్సిపల్ కార్యాలయంలోని ఖాళీగా ఉన్న వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ ఆటోనగర్ సమీపంలోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలోని గదులను పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య సేవలను అందించేందుకు సిజిఈహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ ఏర్పాటుకు అనువైన భవనం, సదుపాయాలు, తదితర అంశాలను గురించి ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ వరంగల్ జిల్లాల డిఎంహెచ్వోలు డాక్టర్ అప్పయ్య,



డాక్టర్ సాంబశివరావు, ఇతర అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావు సింగ్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అమ్మవారికి ఘనంగా పూజలు



## మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనం

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన రెండవ ఎస్ఐ అమూల్యా

## మహా అన్న ప్రసాద వితరణ

గణపురం,రూరల్ అక్టోబర్ 01 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రంలో పదవ రోజు బుధవారం అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు . దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదవ రోజు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వినయ్ ఆధ్వర్యంలో అమ్మవారిని పట్టు



వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా గణపురం రెండవ ఎస్ఐ అమూల్య దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల ప్రసాదాలను సమర్పించారు అనంతరం దుర్గామాత, మహిషాసుర మర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు గణపురం మండల కేంద్రానికి చెందిన రెబ్బ నాగమణి, ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.





## స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలి

### జిల్లా అధ్యక్షుడు బలరాం



ములుగు టౌన్, అక్టోబర్1, మేజర్ న్యూస్ సూర్య : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ములుగులో బీజేపీ మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని, కేంద్రం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరుస్తూ ప్రతి ఓటర్కు అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. ఈ సమావేశంలో బీజేపీ ములుగు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ భూక్య రాజు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నగరపు రమేష్, శీలమతుల రవీంద్రచారి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, ఉపాధ్యక్షులు జినుకల కృష్ణకర్ రావు, అల్లె శోభన్, జిల్లా కార్యదర్శి మండల లవణ్ కుమార్, కోశాధికారి గంగిశెట్టి రాజకుమార్, నాయకులు దొంతి రెడ్డి వాసుదేవ్ రెడ్డి, ఇమ్మడి రాకేష్ యాదవ్, రవి రెడ్డి, అడప బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించిన అంబేద్కర్ సంఘం నాయకులు



గణపురం రూరల్ అక్టోబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ధర్మ రావు పేట గ్రామానికి చెందిన బొల్లం బిక్షపతి ఇటీవల పురుగులమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశాలతో బుధవారం బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించారు. భార్య బొల్లం రమ పిల్లలు కీర్తన అకిరా లను ఓదార్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బూజగుండ్ల స్వామి మోర హనుమంతు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కోడెపాక ప్రవీణ్ బండారు శంకర్ కడారి బాబు బొల్లం రాజేందర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి
# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

## కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సీతక్క

కన్నాయిగూడెం, అక్టోబర్ 01(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం, ఐలాపూర్ గ్రామాలకి చెందిన బీజేపీ, బిఆర్ఎస్ కార్యకర్తలను మంత్రి సీతక్క మరియు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన సునార్కని రమేష్, కుమ్మరి కోటేష్, కావిరి నర్సింహారావు, జోడే కొమురయ్య, కావిరి మల్లయ్య, గందేర్ల అంజయ్య, జనగాం మల్లేష్, సునార్కని గోవర్ధన్, కావిరి నర్సింహారావు, కావిరి బైరేష్, దుర్గం రవి ఉన్నారు. ఐలాపూర్ గ్రామానికి చెందిన పూశెట్టి అన్వేష్, ఆలం ముత్యాలరావు, మల్లెల సమ్మయ్య, మండేపల్లి మహేష్, మండేపల్లి రాజేష్, తెల్లం చొక్కారావు, బడిశా మంజుల, సలాం బన్నీ





తదితరులు చేరినారు. అనంతరం మంత్రి సీతక్క మరియు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో చాలా గొప్ప గొప్ప పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డ్స్, సన్నబియ్యం, విద్య, వైద్యం ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారని అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని, అర్హులైన వారందరికి ప్రభుత్వం నుండి విడుదల అయినా ప్రతి పథకం అందజేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబెర్ సునార్కని రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేర్ప పగిడయ్య, మండలం యూత్ అధ్యక్షులు బోట నగేష్, కాంగ్రెస్ సీరియర్ నాయకులు పీరీల భాస్కర్, కోడె తిరుపతి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఎస్కే యాకుబ్, జిల్లా నాయకులు శోభన్,మండల యూత్ నాయకులు, మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.







## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### డీఎస్పీ నందిరాం నాయక్



ములుగు టౌన్, అక్టోబర్ 1 మేజర్ న్యూస్ సూర్య : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెలియని యాప్స్ లింకులను ఓపెన చేయొద్దని సైబర్ క్రైం డీఎస్పీ నందిరాం నాయక్ సూచించారు. సైబర్ జాగరూకత దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగులోని జిల్లా ఆస్పత్రిలో ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు తాము సీబీఐ, ఈడీ, కస్టమ్స్ అధికారులు అంటూ ఫోన్, వాట్సాప్ ద్వారా వీడియో కాల్ చేసి డిజిటల్ అరెస్ట్ పేరుతో గదుల్లో తమకు తాము బంధించుకునేలా బెదిరింపులకు గురిచేస్తారన్నారు. ఇలా ఫోన్ చేసిన వారెవరితోనూ మాట్లాడొద్దని హెచ్చరించారు. బ్యాంకు ఖాతా వివరాలు సేకరించి డబ్బులు దొంగలించే యత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆమోదం లేని బ్యాంకులు, యాప్ల ద్వారా లోన్లు తీసుకోవద్దని, మొబైల్ ఫోన్లకు వచ్చే లింకులు, ఏపీకే ఫైల్స్ క్లిక్ చేయరాదని సూచించారు. ఎవరైనా సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకుంటే వెంటనే 1930 టోల్ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని, ఠఠఠ.ఛిడ్ఛటఛిటజీర్ఝు.జౌఠి.జీ పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, వైద్యులు, సైబర్ క్రైమ్ సిబ్బంది శ్రీకాంత్, శ్వేత, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించాలి

### రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 1 (మేజర్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలతో పాటు, గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ తదితర ప్రదేశాలలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ వస్తుందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ – ఐ ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 9 వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం





జరుగుతుందని, అక్టోబర్ 23న మొదటి విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ – ఐఐ ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 27న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 11న ఓట్ల లెక్కింపు నిర్వహించబడుతుందని అన్నారు. ములుగు జిల్లా నందు గ్రామ పంచాయతీ ఫేజ్–2 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, నవంబర్ 4న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఫేజ్–3 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని వివరించారు. నవంబర్ 8న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మొదటి, రెండవ విడతలలోనూ ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, అనంతరం పోలింగ్ రోజునే మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరిపి ఫలితాలు వెల్లడించడం జరుగుతుందని వివరించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిఎస్పి రవీందర్, డీపీఓ దేవరాజ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఐకమత్యమే విజయాలకు నాంది



## ఎన్పిడిసిఎల్ ఘనపూర్ డిఈ వై రాంబాబు

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 01,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ టౌన్ అలాగే డివిజన్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగులతో ఎన్పిడిసిఎల్ జిల్లా ఎస్ఈ నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో బాగంగాస్టేషన్ ఘనపూర్ విద్యుత్ శాఖ డీఈ ఆధ్వర్యంలో ఘనపూర్ డివిజన్ ఉద్యోగులు ప్రదర్శించిన బతుకమ్మకు మొదటి బహుమతి రావడంతో బుధవారం డిఈ అభినందన సమావేశం నిర్వహించి ఉద్యోగులకు సన్మానించారు. ఈసందర్బంగా డిఈ మాట్లాడుతూ ఘనపూర్ డివిజన్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగుల ఐకమత్యంగా కృషి చేయడం వల్లనే ఎన్నో విజయాలు సాధించి అవార్డులు, బహు మతులు పొంద గలుగుతున్నామని తెలిపారు.ఈ పరంపర ఎప్పటికీ ఇలాగే కొన సాగాలని కోరారు.ఉద్యోగులు విధులు నిర్వహిస్తూనే తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు పాటిస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమని ఈ సందర్బంగా కొనియాడారు. జిల్లాలోని బతుకమ్మ వేడుకల్లో మొదటి బహు మతి రావడానికి నిరంతర సేవలు అందించిన ప్రతీ ఉద్యోగికి ప్రత్యేక జ్ఞాపిక ను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఏడి ఈ ఘనపూర్ పాల్వాయి రణధీర్ రెడ్డి,ఏఈ టెక్నికల్ ఎం.శ్వేత, కె. విశ్వ సాహి తీ, పి.శంకర్, జి.లక్ష్మినారాయణ,శివకుమార్,ఏ.రణధీర్ రావ్,బి.సత్తయ్య, రాకేష్ ,సబ్ ఇంజనీర్లు సాధన,మన్విత,హరిత,రాంబాబు, వినీత్ రెడ్డి, రామ కృష్ణ, జేఏఓలు అర్చన,నర్సింహా రెడ్డి,వీర స్వామి, జనార్ధన్, నాగేందర్ సీనియ ర్ అసిస్టెంట్ లక్ష్మి,బి.రాజ్ కుమార్,మొహమ్మద్ ఫయాజ్, మహేందర్, సుకేష్ జూనియర్ అసిస్టెంట్ దేవికా,వెంకటేశ్వర్లు,లక్ష్మణ్, రమణాచారి, ఎడ్ల రాజేందర్ ,వాసం శ్రీధర్,బైరోజు రమేష్,యుగేందర్ ,అల్లావుల రాము, అమర్,సిద్దు,సతీష్,రజిత,అరుణ,అశోక్, ప్రణయ్,కుమార్ పాల్గొన్నారు.

# ముులుగు జిల్లాకు మంజూరైన కేంద్రీయ విద్యాలయం

### ప్రధానికి, కేంద్ర విద్యా శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం



ములుగు క్రైమ్, అక్టోబర్ 1 (మేజర్ న్యూస్ సూర్య): జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం జిల్లా ప్రజల అదృష్టమని, ఇందుకు ప్రధానికి కేంద్ర విద్యా శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం తెలిపారు. బుధవారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. గత 11 ఏళ్లుగా రాష్ట్ర విద్యా రంగానికి అన్ని విధాలుగా తోడ్పడుతూ, తాజాగా మరో 4 కేంద్రీయ విద్యాలయాలను తెలంగాణకు కేటాయించింది. ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు తోడుగా కొత్తగా నాలుగు కేంద్రీయ విద్యాలయాలు మారుమూల ప్రాంతాల్లోనూ నాణ్యమైన ప్రాథమిక, సెకండరీ విద్యను అందించడంలో కీలకపాత్ర పోషించనున్నాయి.తెలంగాణకు మంజూరైన కొత్త కేంద్రీయ విద్యాలయాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం (యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్), ములుగు జిల్లా కేంద్రంలో, జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం – చెల్గల్, వనపర్తి జిల్లా – నాగవరం శివార్ ఇవి కాకుండా, గత రెండేళ్లలోనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో నాణ్యమైన సెకండరీ విద్యను అందించేందుకు 400 కోట్లతో 794 పీఎం–శ్రీ స్కూళ్ళు మంజూరు చేసింది. దేశవ్యాప్తంగా అత్యధిక పీఎం–శ్రీ స్కూల్స్ కేటాయింపులు పొందిన రాష్ట్రం తెలంగాణ కావడం గర్వకారణం. అదే విధంగా సమగ్ర శిక్షా అభియాన్ కింద గత రెండేళ్లలో తెలంగాణకు దాదాపు 2 వేల కోట్ల నిధులు కేటాయించగా, దాదాపు 1000 కోట్లతో ములుగు జిల్లాలో సమ్మక్క–సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ స్థాపన కూడా జరిగింది. తెలంగాణలో విద్యాభివృద్ధి కోసం నిరంతరం సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర మంత్రి గంగా పురం కిషన్ రెడ్డికి ములుగు జిల్లా ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు



### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి

కాటారం, అక్టోబర్ 01, మేజర్ సూర్య న్యూస్: దసరా పండుగ సందర్బంగా కాటారం మండల ప్ర జలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు పండుగ శుభాకాంక్షలు కాటారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా చేసుకుంటారు అని తెలిపారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకచోట చేరి సామూహికంగా సంబరాలు చేసుకోవడం, తెలంగాణ ప్రజల ఐక్యతకు నిదర్శనమని అన్నారు. జమ్మి ఆకును బంగారంగా భావించి, అల్లాహ్ బలాయి చేసుకొని సంతోషంగా చేసుకునే పండుగ అని అన్నారు. ప్రతి ఒక్కరు పండుగను సంతోషంగా చేసుకోవాలన్నారు.

# రజక బజారులో శ్రీ మహిషాసుర మర్దినీ దేవి కి ప్రత్యేక పూజలు మహా అన్నదానం

### భక్తులను ఆకట్టుకున్న ప్రత్యేక పూజ

### భక్తులకు మహా అన్నదానం

వెంకటాపురంనూగూరు అక్టోబర్ 1 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ని రజక బజారులో కొలువుదీరిన మహిషాసుర మర్దినీ దేవి కి వినూత్న రీతిలో పూజలు నిర్వహిం చారు దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదవ రోజు గంజి నరసింహారావు దంపతుల చేతుల మీదుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది అనంతరం ప్రసాదాలను నైవేద్యం వైవి ధ్యభరితమైన ప్రసాదాలను సమర్పించడం మండపంలో మహా అన్నదాన కార్యక్రమం సీఐ కొండపర్తి నరేష్ బాచినేని ప్రవీణ్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగినదిఈ ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. పూజారి పండితులు సుబ్బయ్య అర్చకులు ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. ఈ కార్య క్రమంలో







కమిటీ సభ్యులు కమిటీ మహిళలు భక్తులకు అన్ని విధాల సహకరించటం జరిగినది ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందిఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులుకూసం సాంబశివరావు సోమయ్య సద్ద నపు నరసింహ చారి కల్లూరు సురేష్ కూసం మహేష్ నాగరాజు మహేష్ కొండపర్తి గణేష్ పోలోజు రాజేంద్రప్రసాద్ చంద్రకళ పోలిన శివ రాచకొండ రాము నెహ్రు బెజ్జని సత్తిబాబు గండేపల్లి సతీష్ గుర్రం పుల్లారావు కొండపర్తి సాయి కల్లూరి జాను కొండపర్తి శివకృష్ణ కల్లూరి భాను రాముల రాంబాబు కంటేం ముత్తయ్య సర్వీస్ రాజేష్ కొండపర్తి లక్ష్మణ్ సాయి కల్లూరి శ్యాము కొండపర్తి సాయి కల్లూరు గణేష్ కొండపర్తి వెంకటేష్ కల్లూరు సర్వీస్ కంటెం రాజశేఖర్ కంటేం అశోక్ కొండపర్తి రామ సాయి తుమ్మ సుశాంత్ కూసం యశ్వంత్ లక్ష్మీ సాయి తేజతదితరులు పాల్గొన్నారు



# ప్రకృతి ఒడి మానసిక ఒత్తిడిని తగ్గించి, ఆనందాన్ని, ఆయుష్షును పెంచుతుంది

**పర్యావరణవేత్త, మాజీ సహాయ ఆచార్యులు, హైదరాబాద్**

**జేఎన్టీయూహెచ్ మరియు, ఓరుగల్లు వైల్ లైఫ్ సొసైటీ**

**సంయుక్త కార్యదర్శి పిట్టల రవిబాబు**

హన్మకొండ, అక్టోబర్ 01 ,మేజర్ న్యూస్ సూర్య: మనకు ఇష్టమైన ప్రదేశాలు ప్రకృతిలోని, అడవులు, సరస్సులు, జలపాతాలను సందర్శించడం, అటవీ నడక, మన దైనందిన జీవిత కార్యకలాపాల ద్వారా మనలో ఉత్పత్తి చేయబడిన మానసిక వత్తిడిని ఈ ప్రకృతి సందర్శన, అటవీ నడక, అటవీ ప్రయాణాలు నుండి పొందిన శారీరక మరియు మానసిక ఆనందం ద్వారా మానసిక ఒత్తిడి సమతుల్యమవుతుంది. అందువలన, మనలో కొత్త ఉత్సాహం మరియు మానసిక మరియు శారీరక ఆనందంతో, మనం మన జీవితాలను కొత్త ఉత్సాహంతో గడపడమే కాకుండా, మన చుట్టూ ఉన్న వారితో మంచి వాతావరణాన్ని సృష్టించుకొని, నిరాశ మరియు నిట్టూర్పు లేకుండా జీవిస్తాము, సామరస్యం, సామర్థ్యంతో ముందుకు సాగుతాము మరియు మనం కోరుకున్న లక్ష్యాలను సాధిస్తాము.ప్రకృతి ఒత్తిడి హార్మోన్లను తొలగించడం ద్వారా మరియు ఆరోగ్యకరమైన హార్మోన్ల సమతుల్యతను ఇవ్వడం ద్వారా మరియు రోజువారీ జీవితానికి సంబంధించిన సమస్యలను ఇవ్వడం ద్వారా, వృత్తిపరమైన పెరిగిన ఒత్తిడి తగ్గింపుతో ఆనందం మరియు ఉత్తమ ఆరోగ్య పరిస్థితులను భర్తీ చేయడం ద్వారా మనల్ని మనం మార్చుకోగలదు. మానసిక ఒత్తిడిని సమతుల్యం చేయడంలో మరియు మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడంలో అటవీ నడక, ప్రకృతి శక్తివంతమైన ప్రభావాన్ని చూపుతుంది. అడవులు, సరస్సులు, జలపాతాలు లేదా పచ్చని ప్రదేశాలు వంటి ఇష్టమైన ప్రదేశాలను సందర్శించడం, రోజువారీ జీవిత కార్యకలాపాల ద్వారా సృష్టించబడినవి కూడా మన మానసిక ఆనందానికి గణనీయంగా దోహదపడుతుంది. ప్రకృతితో ఈ పరస్పర చర్య రోజువారీ ఒత్తిళ్ల వల్ల కలిగే మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు శారీరక మరియు భావోద్వేగ శక్తితో మనల్ని పునరుజ్జీవింపజేస్తుంది.మనం ప్రకృతిలోని అందమైన ప్రదేశాలైనటువంటి మనం ప్రకృతిలోని అందమైన హాల్లాదకరమైన మనోరంజకమైనటువంటి అడవులు నదులు సరస్సులు చెట్లు గడ్డి మైదానాలు జంతువులు మొక్కలు సీతాకోకచిలుకలు పక్షులు మిగతా జీవరాశులతో మనము కలిసి వాటిని తిలకించి మనము చూసినట్టయితే మనకు మన శరీరానికి సంతోషకరమైనటువంటి పరిస్థితులు ఏర్పడుతాయి. దానికి ముఖ్యమైన కారణం ఈ సందర్శన ద్వారా మన జ్ఞానేంద్రియాలు, శరీరము కొన్ని హార్మోన్లను విడుదలకు కారణం అవుతాయి. ప్రకృతి ఒత్తిడిని తగ్గించే ప్రభావాల వెనుక ఉన్న శాస్త్రం ప్రకృతి కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్) ను ఎలా తగ్గిస్తుందో. ఆనందానికి ఎండార్ఫిన్లు మరియు డోపమైన్ను పెంచడంలో ప్రకృతి పాత్ర. రక్తపోటు మరియు హృదయ స్పందన రేటును తగ్గించడంపై ప్రభావాలు. ఈ ప్రయోజనాలను నిర్ధారించే పరిశోధన అధ్యయనాలను పేర్కొనండి .





వాటిలో కొన్ని ముఖ్యమైనవి... సంతోష మానసికోలాసానికి – హ్యాపీ హార్మోన్ అయిన – డోపమైన్, మనలో ప్రేమ, దయ, కరుణ రసాలను ఉత్పత్తిని రేకెత్తించే – ఆక్సిటోసిన్ హార్మోన్, హాయిగా మంచి నిద్ర పట్టడానికి – మెలటోనిన్ హార్మోన్, మన జీర్ణవ్యవస్థలో ఉపకరించే ఆకలిని పుట్టించే – గ్రేలిన్ హార్మోన్, మనలో సంపూర్ణత్వాన్ని కలిగించే హార్మోన్ అయిన – లెప్టిన్ హార్మోన్, శరీరంలో శక్తిని పదునుపెట్టే – అడ్రనలిన్ (ఎపినెఫెరిన్) హార్మోన్, మంచి అనుభూతి చెందేలా చేసే– సెరోటోనిన్ హార్మోన్, నొప్పిని, నీరసాన్ని తీసివేసే (తగ్గించే) – ఎండోర్ఫిన్స్ హార్మోన్, పాల ఉత్పత్తికి తోడ్పడే – ప్రొలాక్టిన్ హార్మోన్, శరీరంలోని రక్తంలో ఉండే చక్కర స్థాయిని క్రమబద్ధీకరించే – ఇన్సులిన్ హార్మోన్, శరీర సమతుల్యతకు ఉపయోగపడే జీవక్రియను పెంచే థైరాక్సిన్ (టి4) హార్మోన్, స్త్రీ గర్భదారణ హార్మోన్ – ప్రొజెస్టెరోన్ హార్మోన్, పురుష హార్మోన్ – టెస్టోస్టెరోన్, శరీరంలోని మరియు రక్తంలోని నీటిని సమన్వయపరచే – యాంటిడైయురేటిక్ హార్మోన్, అధిక క్రొవ్వును క్రమబద్ధీకరించే – గ్లూకోగాన్ హార్మోన్, పెరుగుదలను సమపాళ్ళలో నియంత్రించే గ్రోత్ హార్మోన్ – సోమాటోట్రోఫీన్, అస్థికల అభివృద్ధికి ఉపయోగపడే – కాల్షిటోసిన్ హార్మోన్, శరీరంలో కాల్సియం సమన్వయపరిచే – పారాథైరాయిడ్ హార్మోన్, శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించే – థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్ , స్ట్రెస్ హార్మోన్ అయిన కార్టిసోల్ హార్మోన్ ఉత్పత్తిని కూడా తక్కువచేస్తూ, ప్రధాన గ్రంధి అయిన పిట్యూటరీ గ్రంధి వీటన్నిటిని నియంత్రించేలా ఈ ప్రకృతి, అటవీ, అభయ్యారణ్యాల, జలపాతల, సెలయేళ్ల, పచ్చని గడ్డి మైదానాల, అందమైన పశు పక్షాదుల, సీతాకోకచిలుకల, పార్కుల, పర్వతాలను సందర్శించడం ద్వారా మనకు శాంతిని, ఆహ్లాదాన్ని, ఆనందాన్ని, తృప్తిని ఇస్తూ కొత్త ఉత్సాహంతో, ఉత్తేజాన్ని నింపుకొని మన దైనందిన జీవన చక్రాన్ని ముందుకు నడుపుకోవడంలో, మన ఆయుష్షును పెంచికోవడంలో ఎంతో సహకరిస్తాయి.ప్రకృతి యొక్క మానసిక ప్రయోజనాలు మానసిక స్థితిలో మెరుగుదల, ఆందోళన మరియు నిరాశ లక్షణాలను తగ్గించడం. శ్రద్ధ మరియు అభిజ్ఞా విధులను పునరుద్ధరించడంలో ప్రకృతి పాత్ర. స్వీయ నియంత్రణపై దాని ప్రభావాలు మరియు చిరాకు తగ్గడం మరియు సామాజిక సంబంధం మరియు సహకారం యొక్క భావం పెరుగుదల. ప్రకృతి యొక్క భౌతిక ప్రయోజనాలు బహిరంగ వ్యాయామం మరియు సంబంధిత శారీరక ఆరోగ్య ప్రయోజనాలను సులభతరం చేయడం. రోగనిరోధక పనితీరు మరియు ఎండోక్రైన్ వ్యవస్థ సమతుల్యతను మెరుగుపరచడం. డిజిటల్/పట్టణ ఒత్తిళ్ల నుండి సహజ నిర్విషీకరణగా ప్రకృతి. ప్రకృతిని రోజువారీ జీవితంలో చేర్చడానికి ఆచరణాత్మక మార్గాలు ప్రకృతి నడకలను మైండ్ఫుల్ శ్వాస లేదా ధ్యానంతో కలపడం, బహిరంగ సృజనాత్మక కార్యకలాపాలు మరియు కాలానుగుణ కార్యకలాపాలలో పాల్గొనడం మరియు వాటి నిర్దిష్ట ప్రయోజనాలు (ఉదా., హైకింగ్, ఈత, సైక్లింగ్). కొన్ని కేస్ స్టడీస్ మరియు వ్యక్తిగత సాక్ష్యాలు, ప్రకృతికి గురికావడం వల్ల మానసిక ఆరోగ్యంలో కలిగే మెరుగుదలలను వివరించే సంక్షిప్త నిజ జీవిత ఉదాహరణలు లేదా సాక్ష్యాలు. పట్టణ ప్రాంతాలలో కూడా ప్రకృతి ప్రాప్యతను హైలైట్ చేయండి. మనం ప్రకృతిలో సమయం గడిపినప్పుడు, ఇది కార్టిసాల్ వంటి ఒత్తిడి హార్మోన్లను నియంత్రించడానికి మరియు తొలగించడానికి సహాయపడుతుంది, వాటిని ఆనందం మరియు ఆరోగ్యాన్ని ప్రోత్సహించే హార్మోన్లతో భర్తీ చేస్తుంది. సహజ పరిసరాలలో కేవలం 20-30 నిమిషాలు కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తుందని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయి, ఇది కీలకమైన ఒత్తిడి హార్మోన్, ఇది ఆందోళన తగ్గడానికి, మెరుగైన మానసిక స్థితికి మరియు మెరుగైన మానసిక స్పష్టతకు దారితీస్తుంది.



ఈ మానసిక ఉద్ధరణ అనేది పునరుద్ధరించ బడిన ఉత్సాహం మరియు శా రీరక శ్రేయస్సుతో జీవితాన్ని గడపడానికి అనువదిస్తుంది. ప్రకృతితో సన్నిహితంగా ఉండ టం వల్ల మనం నిరాశ మరి యు అలసటను ఎదుర్కోవడా నికి సహాయపడుతుంది, కానీ ఇతరులతో మన పరస్పర చర్య లలో సామరస్యం మరియు సామర్థ్యాన్ని కూడా పెంపొంది స్తుంది. తత్ఫలితంగా, ఈ సానుకూల మనస్తత్వం దృష్టి మరియు శక్తితో మన లక్ష్యా లను సాధించే దిశగా మనల్ని నడిపిస్తుంది.అంతేకాకుండా, ప్రకృతికి గురికావడం ఆరోగ్యకరమైన హార్మోన్ల సమతుల్యతకు మద్దతు ఇస్తుంది, ఒత్తిడి సంబంధిత ఆరోగ్య సమస్యలను తగ్గిస్తుంది మరియు మొత్తం శారీరక శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. ఇది వృత్తిపరమైన మరియు వ్యక్తిగత ఒత్తిడిని తగ్గించే, స్థితిస్థాపకత మరియు మెరుగైన ఆరోగ్య ఫలితాలను పెంపొందించే సహజ చికిత్సగా పనిచేస్తుంది. ప్రకృతిని క్రమం తప్పకుండా ఆలింగనం చేసుకోవడం వల్ల మన ఒత్తిడి ప్రతిస్పందనలు మారుతాయి, ఆనందాన్ని పెంచుతాయి మరియు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, సానుకూల శక్తి మరియు సామరస్యంతో చుట్టుముట్టబడిన ఉత్పాదక, ఆనందకరమైన జీవితాలను గడపడానికి వీలు కల్పిస్తాయి. ఒత్తిడి నిర్వహణ మరియు మొత్తం శ్రేయస్సులో ప్రకృతి యొక్క ప్రాముఖ్యతను తిరిగి గుర్తుచేసుకోండి. మానసిక మరియు శారీరక ఆరోగ్య ప్రయోజనాల కోసం ప్రకృతిలో సమయాన్ని ప్రాధాన్యతనివ్వమని పాఠకులను ప్రోత్సహించే చర్యకు పిలుపు.ఇది శాస్త్రీయంగా నిరూపించబడినది. రూపురేఖలు ఒత్తిడి తగ్గింపుపై ప్రకృతి యొక్క విభిన్న ప్రయోజనాలను కవర్ చేయడానికి నిర్మాణాత్మక మార్గాన్ని అందిస్తుంది, దీనికి శాస్త్రీయ పరిశోధనలు మరియు ఆచరణాత్మక సలహాలు మద్దతు ఇస్తాయి. కావున వీలైనప్పుడు కనీసం, వారంతం కానీ, నెల చివరణంగాని, మనకు దగ్గరలో, అందుబాటులో, మన ఆర్థిక స్థోమతను బట్టి అందమైన ప్రకృతి సోయగలను తిలకించేందుకు ప్రయత్నం చేసుకోవాలి. అని పిట్టల రవి బాబు తెలిపారు.







# నేడు రావణాసురవధ ఏర్పాట్లు పూర్తి



## వేడుకలకు జిల్లా ఎస్పీ శబరీష్ కు ఆహ్వానం

ములుగు టౌన్, అక్టోబర్1, మేజర్ న్యూస్ సూర్య : విజయదశమి పండుగను పురస్కరించుకొని నిర్వహించుకునే రావణాసురవధ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 2న ములుగులోని సాధన ఉన్నత పాఠశాల సమీపంలోని గ్రౌండ్ లో రావణవధ నిర్వహించనున్నట్లు ధర్మజాగరణ రావణ వధ ఉత్సవ సమితి అధ్యక్షుడు గండ్రకోట కుమార్ తెలిపారు. బుధవారం వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన కమిటీ సభ్యులు వేల సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ.. 25సంవత్సరాలుగా రావణాసురవధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అద్భుతమైన ఫైర్ వర్క్స్ తోపాటు మల్లె పందిరి, నాగుపాము బుసకొట్టుట ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా నిర్వహించుకునే రావణ వధకు జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ ను ఆహ్వానించామని వెల్లడించారు. ప్రత్యేక సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నామని, జానపద, కూచిపూడి నృత్యాలు, మిమిక్రీ నిర్వహించనున్నామని, అంగరంగ వైభవంగా జరిగే ఉత్సవానికి వేల సంఖ్యలో ప్రజలు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు అనుముల సురేష్, రాసమల్ల శివాజీ, గందే రాజు, చెలుమల్ల రాజేందర్, కొడిపాక మహేందర్, దిడ్డి రాజ్ కుమార్, లావుడియా రమేష్ , పాత్య కుమార్ , పాడియా చంటి పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి



## తాసిల్దార్ శ్రీనివాస్

రాయపర్తి,అక్టోబర్ 1 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలో జరగబోయే జడ్పిటిసి ఎంపీటీసీ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో జి కిషన్ కోరారు బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కార్యదర్శులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియమావళి పాటించి అందరూ సహకరించాలని అన్నారు గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలలో రోడ్లు బస్టాండ్ ల వద్ద గోడలకు ఎలాంటి పార్టీలకు సంబంధించిన రాతలు పెయింటింగ్స్ వేయరాదు అన్నారు ఈ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మందపురి మహేందర్ బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు గజవెల్లి ప్రసాద్ బిజెపి నాయకులు ఎనగందుల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాల అభివృద్ధి కమిటీ

చిట్యాల, అక్టోబర్ 1 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని చింతలపల్లి గ్రామ ఆలయాల అభివృద్ధి కమిటీని బుధవారం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చింతలపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం, పోచమ్మ, పెద్దమ్మ తల్లి దేవాలయాలను అభివృద్ధి చేసుకొనుటకు గ్రామం లోని వివిధ కులాల, యువజన సంఘాల నాయకులతో సమావేశం అ య్యారు. కమిటీ అధ్యక్షులుగా శృంగారపు రంగాచారి, ప్రధాన కార్యదర్శిగా అల్లం తిరుపతి, కోశాధికారిగా సామల రమేష్, ఉపాధ్యక్షులుగా పిట్టల రమేష్, గుర్రపు రాజు, ఓర్సు భద్రయ్య, ప్రచార కార్యదర్శిగా ముసాపూరి రవీందర్, కార్యదర్శులు గా చేర్ల చందు, తూముల సంజీవ్, గుండ సురేష్, చిలగాని నాగరాజ్, రాజేందర్ లతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## 10 రోజుల వొకేషనల్ శిక్షణను పూర్తి చేసిన విద్యార్థులు



ములుగు రూరల్, అక్టోబర్ 1, మేజర్ న్యూస్ సూర్య : ములుగు మండలంలోని బండారుపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులకు దసరా సెలవులలో నిర్వహించిన 10 రోజుల అంతర్గత వృత్తి నైపుణ్య శిక్షణ పాఠశాల వొకేషనల్ ట్రైనర్ సురేష్ ఆధ్వర్యంలో బుధవారంతో ముగిసింది. వొకేషనల్ ఐటీ, ఐ టి ఎస్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎనేబుల్ సర్వీసెస్) కోర్సులలో భాగంగా విద్యార్థులు ప్రత్యక్ష అనుభవం, పని అవగాహన పొందేందుకు ఈ శిక్షణను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. శిక్షణా ముగింపు సందర్భంగా సమగ్రశిక్ష నుండి కోర్స్ పర్యవేక్షకులు సాంబారి రాజు, సాంబశివరావు, మిథున్ రాజు లు శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సింగారం దేవకి అభినందించారు.

## నగర ప్రజలకు విజయదశమి పండగ శుభాకాంక్షలు

## నగర మేయర్ గుండు సుధారాణి



వరంగల్ టౌన్, అక్టోబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: విజయదశమి పర్వదినం సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ చెడుపై మంచి విజయంగా విశ్వాసాన్ని సూచిస్తుందని, అంతిమంగా మంచి శక్తులే విజయం సాధిస్తాయనే నమ్మకాన్ని దసరా పండుగ బలపరుస్తుందని మేయర్ తెలిపారు.



## ఘనంగా చండీ హోమం



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్01 ,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ వాస్తు జ్యోతిషాలయంలో ఏర్పాటుచేసిన దుర్గామాత శరన్నవ రాత్రుల్లో భాగంగా బుధవారం దుర్గామాత మహిషాసుర మర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ వాస్తు జ్యోతిష రత్న నంది అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ నర్సింగ్ రోజు నర్సింగ్ రోజు బ్రహ్మచార్యుల ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. అంగరంగ వైభవంగా జరిగిన హోమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి వాస్తు జ్యోతిష రత్న నంది అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ నర్సింగోజు బ్రహ్మచార్యులు ,రాణి, శివ సాత్విక్, సృజన్ కుమార్, శ్రీనివాస చారి ,అయిత ప్రభాకర్,నోముల సాయిచరణ్ రెడ్డి, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ దేవీ నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం



జనగామ జిల్లా ప్రతినిధి సూర్య అక్టోబర్ 01మేజర్ న్యూస్ ): జనగామ కేంద్రంలోని 14వ వార్డ్ ముస్లిం మైనారిటీ కాలని లో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పదో రోజు బుధవారం అమ్మవారు శ్రీ మహిషాసురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.అనంతరం అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గన్ను కార్తీక్, గుగ్గిళ్ళ శ్రీధర్ మాట్లాడుతూ దుర్గదేవి అమ్మవారిని పూజించడంతో సకల సుఖాలు సంక్రమిస్తాయని, అమ్మవారి కృపతో అష్టఐశ్వర్యాలు సంక్రమిస్తాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం, ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వార్డ్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జెర్రిపోతుల మనోజ్.సామ అనిల్, అసర్ల సుభాష్, అభీ, దేవరాజు, తేజ, చందు, అఖిల్, సంతోష్ రాజ్, నాని, శ్రీకాంత్, సందీప్, మధు,కౌశిక్, ప్రసాద్,వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



# భారత్ ను విశ్వ గురువుగా చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం




### విజయదశమి శతాబ్ది ఉత్సవాలు ఒక చారిత్రక మైలు రాయి

### తెలంగాణ రాష్ట్ర సహ ప్రాంత ప్రచారక్ కల్వగురి ప్రభు కుమార్

### పరకాలలో ఘనంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయదశమి శతాబ్ది ఉత్సవాలు



పరకాల, అక్టోబర్ 01, మేజర్ న్యూస్: భారత్ ను విశ్వ గురువుగా చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర సహ ప్రాంత ప్రచారక్ కల్వగురి ప్రభు కుమార్ అన్నారు. బుధవారం పరకాల మయూరి గార్డెన్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్ ) విజయదశమి, శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పరకాల ఖండ సంఘ చాలక్ సాదు సర్వేశం, కార్యవహ కొడకండ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ ఎస్ ఎస్ విజయదశమి శతాబ్ధి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సహ ప్రాంత ప్రచారక్ కల్వగురి ప్రభు కుమార్ జీ హాజరైనారు. మొదటగా వందేళ్ల చరిత్ర లో సంఘ్ చేసిన సేవా కార్యక్రమాలను స్మరించుకుంటూ భవిష్యత్తులో సమాజ పరివర్తన దిశగా దిశా నిర్దేశం చేశారు. అనంతరం కల్వగురి ప్రభుకుమార్ జీ మాట్లాడుతూ విజయదశమి ధర్మం అధర్మం పై గెలిచిన రోజు అన్నారు. శతాబ్ది ఉత్సవాలు ఆ స్ఫూర్తిని కొత్త తరాలకు చేరవేస్తూ ప్రతి ఒక్కరిని దేశ నిర్మాణంలో భాగస్వాములుగా చేర్చామన్నారు. విజయదశమి శతాబ్ది ఉత్సవాలు ఒక చారిత్రక మైలురాయని, రాష్ట్రీయ స్వయం సేవక్చ సంఘ్ లక్ష్యం భారత్ ను విశ్వ గురువుగా తీర్చిదిద్దడమేనన్నారు. ఇందుకోసం పంచ పరివర్తనాలు ప్రతి పౌరుడు ఆచరిస్తే రాబోయే శతాబ్ధం భారత్ శతాబ్ధం ఆవుతుందని పేర్కొన్నారు. సంఘం అంటే కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని సమాజాన్ని ఏకం చేసి సేవా భావాన్ని పెంచే జాతీయ శక్తి అని సహా ప్రాంత ప్రచారక్ తెలిపారు. విజయదశమి శతాబ్ది ఉత్సవాలు ఒక చారిత్రక ఘట్టమే కాక భవిష్యత్తు కు మార్గదర్శకమన్నారు. పంచ పరివర్తనాలు ప్రతి కుటుంబం , ప్రతి పౌరుడు ఆచరిస్తే భారత్ నిజంగా విశ్వ గురువుగా అవతరించే రోజు దూరంలో లేదన్నారు. సమావేశంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా ప్రచారక్ విష్ణు జీ, సంఘ్ కార్యకర్తలు జంబుకం రమేష్, కాటిక మహేందర్, అనంతుల మహేష్, మినుపాల ప్రవీణ్, గండ్ర శ్రీనివాస్ కుమార్ తో పాటు మేధావులు, సామాజిక కార్యకర్తలు, యువజన సంఘాలు,ఆర్ ఎస్ఎస్ నేతలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# మహిషాసుర మర్ధిని అవతారంలో అమ్మవారు

### ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

పరకాల ,అక్టోబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని శ్రీ కనకదుర్గమ్మ,మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం 10 వ రోజు మహిషాసుర మర్ధిని అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.వేద పండితులు మణిదీప్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పరకాల ప్రముఖ వైద్యులు డా. సిరంగి సంతోష్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, కాచం గురు ప్రసాద్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి, శాలిని శివుడు, శ్రీకాంత్,నిఖిల్,సాయి,రాకేష్, అవినాష్,బండి రమేష్,రాజేంద్రప్రసాద్,సత్యం, వర ప్రసాద్, భరత్, చరణ్, శివ, రజనీకాంత్,అశోక్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

- ఆరోగ్యకరమైన వాతావరణంలో సంతోషంగా ఉత్సవం జరుపుకోవాలి
- గొడవలు, తగాదాలు పెట్టుకోరాదు
- జూదం, బెట్టింగ్ లు, లాటరీలు నిర్వహించవద్దు
- డిజేల ఏర్పాటుకు అనుమతిలేదు
- లింగాలఘనపూర్ ఎస్సై బి శ్రావణ్ కుమార్

లింగాలఘనపురం అక్టోబర్ 01 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘనపురం మండల కేంద్రంలో దసరా పర్వదినం సందర్భంగా మండల పోలీస్ శాఖ తరపున మండల ప్రజలకు, పోలీసులు సిబ్బందికి ఎస్ ఐ శ్రావణ్ కుమార్ దసరా పండుగ, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయదశమి ప్రజల జీవితాల్లో తేజస్సు, విజయాన్ని తేవాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. పండుగ సందర్భంగా ఉత్సవాలు నిర్వహించు కునేవారు సంతోషకరమైన వాతావరణంలో, ఆరోగ్యకరంగా అందరూ కలిసిమెలిసి సోదరాభావంతో ఉత్సవం నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. మండల పోలీసులు శాఖ ప్రజలు నిర్వహించుకునే ఉత్సవానికి పటిష్ట భద్రత కల్పిస్తుంది, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు అని తెలిపారు. యువత ఆదర్శంగా ఉండాలని క్రీడా పోటీల విషయంలో క్రీడాస్థలం గొడవలు పెట్టుకోవదని కోరారు. లాటరీ, బెట్టింగ్ లు నిర్వహించరాదని సూచించారు. జంతువులను హింసించే విధంగా పోటీలు పెట్టవద్దు, జూదం పోటీలు నిర్వహిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెలవులు ఉన్నందున సైబర్ మోసగాళ్లు రెచ్చిపోయే అవకాశం ఉన్నదని ఎవరికైనా ఉచితాలు, బహుమతులు, లోన్స్, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం ఇన్వెస్ట్మెంట్ ఆఫర్లు ఉన్నాయంటే నమ్మి ఆన్లైన్ లో డబ్బులు చెల్లించవద్దని, బ్యాంక్ నుండి మాట్లాడుతున్నాం ఎటిఎమ్ , క్రెడిట్ కార్డు, ఆధార్ కార్డు అప్డేట్ చేయాలి అంటే ఒటిపిలు చెప్పవద్దు దీని వెనక సైబర్ మోసగాళ్ళు ఉన్నారని గుర్తించాలని అన్నారు.



# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



## -నల్లగొండ ఎంపి రఘువీర్ రెడ్డి

దంతాలపల్లి,అక్టోబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని నల్లగొండ ఎంపి రఘువీర్ రెడ్డి అన్నారు. బుదవారం మండలంలోని దాట్ల గ్రామానికి దసరా సందర్భంగా రాగా స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికి. శాలువాలతో సత్కరించి,దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో మొక్కను నాటి గ్రామస్థులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు,సన్న బియ్యం,రైతు రుణమాఫీ ర,తు భరోసా,రైతు బీమా,ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీలో రు .10 లక్షల వరకు పెంపు వంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఎంపీని కలసిన వారిలో పిఏసీఎస్ చైర్మన్ రాము గౌడ్,మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్, మాజీ ఎంపిటిసి కొమ్మినేని సతీష్, వెంకటేశ్వర్లు, భాస్కర్, సురేష్, చిట్యాల యకంబరం, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కాయిత శ్రీను, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షుడు మిడితపల్లి వీరన్న, యస్సి సెల్ అధ్యక్షుడు పోలేపంగు ఇద్దులు, మద్రు శ్రీను, సంపేట కర్ణాకర్, కొత్త రాజయ్య, బషీర్, అశోక్, భిక్షపతి, మిట్టగడుపుల వెంకన్న, పేర్ల రాజా, ఏసేబు, లతీబ్, పర్శరాం తదితరులు ఉన్నారు.





# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

- గుండాల మోహన్ కుటుంబానికి అండగా ఉంటాం
- ప్రముఖ న్యాయవాది ఏబిఎస్ అధ్యక్షులు కలకోటి మహేందర్



ఆత్మకూరు అక్టోబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం ఆత్మకూరు మండలంలోని నాగయ్య పల్లె గ్రామానికి చెందిన గుండాల మోహన్ ఇటీవల మరణించగా ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది అసైన్ భూమీ సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించి 4వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచికి మారుపేరుగా నిలిచిన గుండాల మోహన్ అకాల మరణం బాధాకరమని ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కుమార్ గాద్దే, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నేరేళ్ళ బస్వారెడ్డి, మాజీ సర్పంచి మాదాసి సాంబయ్య,ధర్మ సమాజ్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, నాయకులు మాదాసి జగన్ రాజ్, మాదాసి కట్టమల్లు,మాదాసి సారంగం,మాదాసి చిన్న సమ్మయ్య, తదితరులు పాల్గోన్నారు.

# మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

- ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శి సుమన్ రెడ్డి,బానోత్ స్వామి





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 1. బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శి సంకపల్లి సుమన్ రెడ్డి, బానోత్ స్వామి మండల ప్రజలకు దసరా పండుగ శుభా కాంక్షలు తెలిపారు. మనిషి తనలోని చెడు మీద నిత్యం పోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాధించాలనే జీవన తాత్వికతను విజయ దశమి మనకు తెలియజేస్తుందన్నారు. దసరా రోజు శుభ సూచకంగా పాలపిట్టను దర్శించి జమ్మి వృక్షానికి పూజ చేసి,జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం ఆచారమని గుర్తు చేశారు. మండల ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉందని,పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా దసరా పండుగ ప్రజల నడుమ సామాజిక సామరస్యం వెల్లువిరుస్తుందనీ ఈ సందర్బంగా వారు అన్నారు.

# ఉప్పల చిన్న సోమయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



కొడకండ్ల,అక్టోబరు 1 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన, మాజీ సర్పంచ్ ఉప్పల చిన్న సోమయ్య ఆకాలమరణం చెందగా బుధవారం వారింటికి వెళ్లి పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, మనోధైర్యం కల్పించినారు,ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, నూనె ముంతల సోమనర్సయ్య, దర్మారపు బిక్షపతి, నియోజకవర్గ యూత్ నాయకులు, రాజేష్ నాయక్,యాకేష్ యాదవ్ మండల ముఖ్య నాయకులు నెమరు గోమ్మల వెంగళరావు మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, ఎంపీటీసీ అందే యాకయ్య, ఏఎంసి డైరెక్టర్లు వలబోజు రమేష్,వనం మొహన్, బత్తుల వెంకన్న , మనోహర్, శ్రీకాంత్, రవీందర్ ,వెంకన్న ఎల్లయ్య ,మల్లేష్ , యూత్ నాయకులు గఫూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రావణాసుర బొమ్మ దాతగా సమ్మయ్య గౌడ్ చిలువేరు



కేసముద్రం,అక్టోబర్ 1: కేసముద్రం మండలం లోని ఉప్పరపల్లి గ్రామంలో యువత యూత్ క్లబ్ అనుబంధంగా గత 20 సంవత్సరాల నుండి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలలో భాగంగా రావణాసుర వధ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కేసముద్రం మున్సిపాలిటీ లోని సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తన వంతుగా రావణాసుర బొమ్మకు దాతగా నిలిచారు. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ..గ్రామ ప్రజలంతా కలిసి దసరా ఉత్సవాలను పురస్కరించుకొని చేస్తున్న రావణాసుర వద కార్యక్రమంలో నన్ను మీ కుటుంబ సభ్యునిగా భావించి మీతో పాటు భాగస్వామిని చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామ యువత యూత్ మాట్లాడుతూ... అన్నా మా గ్రామం నుండి మా యువత యూత్ అడిగిన వెంటనే స్పందించి దసరా ఉత్సవాలలో భాగంగా రావణ సుర వద కార్యక్రమానికే కాదు మీరు మా గ్రామంలో పేదింటికి ఒక బిడ్డగా ఆడబిడ్డలకు అన్నగా యువతకు సోదరునిగా గ్రామ ప్రజలకు ఒక బిడ్డగా మీరు చేస్తున్నటువంటి సేవలు మరువలేనివని సమ్మి గౌడ్ ఫౌండేషన్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువత యూత్ క్లబ్ అధ్యక్షులు తండా సంపత్, ఉపాధ్యక్షులు పలస రాకేష్,రావణాసుర ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎటురోజు పరిపూర్ణ చారి, ఉపాధ్యక్షులు తండా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కోమాకుల రమేష్, పబ్బతి సారంగం, శాగంటి రాములు, ముదురుకోళ్ల రమేష్, అడప రమేష్, ఎండి షబ్బీర్, ప్రవీణ్, శ్రీకాంత్, గంట రవి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## లాయర్ వీరదాసు వెంకటరత్నం సంతాప సందేశం

కొడకండ్ల అక్టోబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య) జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోనీ మాజీ సర్పంచ్ ఉప్పుల చిన సోమయ్య మృతికి నా ప్రగాఢ సంతాపం. ఆయనకు మా తో సన్నిహిత అనుబంధం ఉండేది. ఆ రీతిలో మా కులాలు వేరైనా ఆయన నాకు అన్నతో సమానం గా మాట్లాడుతూ ఉండేవాడు. అలాంటి వ్యక్తి బుధవారం రోజున ఆకస్మిక మృతి చెందడం అందరిని కలిసి వేసిన విషయం.స్వయంకృషితో ఎదిగిన సోమన్న ఈ ప్రాంతంలో ప్రముఖ వర్తకుని గా ఖ్యాతి గడించారు. సామాజిక, రాజకీయ చైతన్యం తో సోమన్న కొడకండ్ల గ్రామంలో నాయకత్వం వహించారు. శ్రీ సోమన్న తో నా అనుబంధం స్మరిస్తూ, ఆయన దివ్య ఆత్మకు శాశ్వతమైన శాంతి కలగాలని,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యంఇవ్వాలని నా ప్రార్థన.

## రావణ వధ ఏర్పాట్ల పరిశీలన



కేసముద్రం:అక్టోబర్ 1: కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని పూలే సెంటర్ వద్ద దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రావణ వధ ఘనంగా నిర్వహించ నున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్, కేసముద్రం స్టేషన్, అమీనాపురం, ధన్నసరి, సబ్ స్టేషన్ తండ , మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రజలందరూ పార్టీలకు అతీతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. కాగా బుధవారం ఉత్సవ ఏర్పాట్లను కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నీలం దుర్గేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యులు రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ సర్పంచులు బట్టు శ్రీనివాస్,ఎన్నామల ప్రభాకర్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు కముటం శ్రీనివాస్,బోనగిరి ఉపేందర్,గాంధీ వెంకట్ రెడ్డి, చిట్ల సంపత్, కత్తెరసాల శ్రీనివాస్,కీర్తి సురేందర్, అజ్మీరా రమేష్, మాసాడి శ్రీనివాస్,రవి, సంకెపెల్లి శ్రీనివాస్ రెడ్డి, బాలు ఉన్నారు.

## కళ్లెం గ్రామ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

### - ఋషిగంపల ఆంజనేయులు మాజీ మార్కెట్ డైరెక్టర్ జనగామ



లింగాలఘనపురం అక్టోబర్ 1: మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘనపురం మండలం కళ్లెం గ్రామ ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఋషిగంపల ఆంజనేయులు మాజీ మార్కెట్ డైరెక్టర్ జనగామ ఈ సందర్భంగా కళ్లెం గ్రామ ప్రజలు ప్రశాంత వాతావరణంలో దసరా పండుగ వేడుకలు జరుపుకోవాలన్నారు. దసరా పండుగ శక్తి ఆరాధనకు సంకేతమని, ఈ రెండు పండుగలు ప్రజలందరికీ ఆనందం, సౌఖ్యం, ఐకమత్యం కలిగించాలని ఆకాంక్షించారు. తొమ్మిది రోజుల పాటు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆట, పాటలతో దిగ్విజయంగా జరుపుకున్నారని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## డీసీఎం ఢీకొని యువ జర్నలిస్టు మృతి

- ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఘటన
- తలకు గాయాలై రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి
- దర్దెపల్లి గ్రామానికి చెందిన యువ జర్నలిస్టు తాళ్ళపెల్లి వెంకటేశ్వర్లు గౌడ్‌గా గుర్తింపు



పాలకుర్తి అక్టోబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలంలోని దర్దెపల్లి గ్రామానికి చెందిన తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు గౌడ్ (38) అనే యువకుడి హైదరాబాద్ లో నివాసం ఉంటూ న్యూస్ ఇండియా జాతీయ తెలుగు దిన పత్రికలో స్టేట్ బ్యూరో గా పని చేస్తున్నాడు. 9 రోజుల క్రితం వెంకటేశ్వర్లు భార్య ప్రసవించగా సొంత గ్రామానికి వచ్చినట్లు తెలుస్తోంది. మంగళవారం మల్లంపల్లి గ్రామ శివారులో ఉన్న భారత్ పెట్రోలియం బంకులో పెట్రోల్ పోసుకుని తిరిగి తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా కంబాల కుంట దర్గా సమీపంలో టౌన్ తొర్రూరు మీదుగా వస్తున్న డీసీఎం వాహనం అతివేగంతో వచ్చి ఢీ కొట్టడంతో వెంకటేశ్వర్లు తలకు తీవ్ర గాయాలై రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడికి భార్య 9 రోజుల కుమారుడు ఉన్నట్లు సమాచారం. వెంకన్న గ్రామంలో అందరితో కల్మషం లేకుండా మాట్లాడుతూ కలిసి మెలిసి ఉండేవాడని గ్రామస్తులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా డిసిఎం డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో సిపిఎం కార్యకర్త తాళ్లపల్లి వెంకన్న మృతి

### - పరామర్శించిన సిపిఎం నాయకులు




పాలకుర్తి అక్టోబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలంలోని దర్దేపెల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి వెంకన్న మంగళ వారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సిపిఎం పార్టీ సభ్యుడైన వెంకన్న భౌతిక కాయంపై బుధవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వెంకన్న భౌతిక కాయంపై పూల మాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపం తెలిపారు. పార్టీ మండల కమిటీ సభ్యుడు సోమసత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకన్న పార్టీలో చురుకైన పాత్ర వహించేదని,పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చిన తూచా తప్పకుండా తన పాత్ర నిర్వహించేదని, పార్టీ చురుకైన కార్యకర్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకన్నకు కుమారుడు జన్మించిన తొమ్మిదవ రోజు ప్రమాద సంఘటన లో చనిపోవడం చాలా విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఇంద్రారెడ్డి, మాసంపల్లి నాగయ్య, సభ్యులు కౌడగాని మల్లేశం, తోటరాజు, మరియు వీరన్న , శ్రీను, ఆవుల మోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ప్రజలు బంధుమిత్రులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 02 అక్టోబర్ 2025

# మా మండలంలో మీ పెత్తనం ఏంది?

## - సొంత మండలంలో ఈటల ప్రెస్ మీట్ పెట్టిన ముందు వరుసలో వాళ్ళే
## - మా ప్రాధాన్యతను తగ్గిస్తున్నారు అంటూ మదనపడుతున్న నేతలు

కమలాపూర్ అక్టోబర్ 01 మేజర్ న్యూస్ సూర్య :- మాజీ మంత్రి ప్రస్తుత మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ నియోజకవర్గానికి వస్తున్నారంటేనే భారీ స్థాయిలో నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుతారు. ఎమ్మెల్యే గా ఓటమి చెందిన నియోజకవర్గానికి సరిగా రాకపోయినా ఆయన మిద ఉన్న ప్రేమ అస్సలు తగ్గలేదు. అలాంటిది ఇటీవల కమలాపూర్ మండలానికి చెందిన ఈటల అనుచరులు కొంతమంది నిరాశలో ఉన్నట్లు చర్చ జరుగుతుంది. సొంత మండలానికి వచ్చిన కూడా ఇతర మండల నేతల హడావిడి ఎక్కువ అవుతుందని మాట్లాడుకుంటున్నారు. ఈటల మా ఇంటికి వస్తాడేమో అని ఎదురుచూస్తున్న కార్యకర్తల ఇంటికి తీసుకువెళ్ళకుండా ఇతర మండల నేతలే కార్ లో కూర్చోవడం తో గ్రామాల్లో మొఖం చూపెట్టుకోలేకపోతున్నాం అని లీడర్లు ఆవేదన చెందుతున్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను చెప్పుకుందాం అంటే చుట్టూ వారే ఉండే సరికి చాలా మంది ఈటల తో వ్యక్తిగతంగా మాట్లాడలేకపోతున్నాం అని మండల నేతలు మదన పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రెస్ మీట్ లు నిర్వహించిన ముందు వరుసలో వారే ఉండటంతో మాకు ప్రాధాన్యత ఎక్కడ అనే అనుమానాలు కలుగుతున్నాయని,ఇతర పార్టీల నాయకులు సైతం ఇతర మండల నాయకులకు ఉన్న ప్రాధాన్యత కూడా మీకు లేదా అని వ్యంగ్యంగా మాట్లాడుతుంటే తలెత్తుకోలేక అక్కడ నుండి వెళ్ళిపోతున్నం అని సదరు నేతతో చర్చించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కమలాపూర్ మండలం నుండి ఈటల వెంట మాజీ జడ్పీటీసీ,మాజీ ఎంపీటీసీలు,సర్పంచ్ లు ఉన్న ఈ మండలంపై ఇతర మండల నేతల పెత్తనం ఏంటని ఎవరి మండలానికి వచ్చినప్పుడు వారు ముందుంటే బాగుంటుంది కాని ఈ పద్ధతి మంచిది కాదనే చర్చ జరుగుతుంది. ఈటల ఆయన వెంట ఉన్న కమలాపూర్ మండల ముఖ్య నాయకులకు ఇప్పటికైనా ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అభిమానులు పలువురు కోరుతున్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ
# అభ్యర్థుల విజయం తథ్యం

### - పాలకుర్తి మాజీ జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు

పాలకుర్తి అక్టోబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయం ఎవరు ఆపలేరని పాలకుర్తి మాజీ జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం పాలకుర్తి మండలం విస్నూర్ ఎంపీటీసీ పరిధిలో గల విస్నూర్, విష్ణుపురం చీమల భాయి తండా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముఖ్య కార్యకర్తల స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా పుస్కూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ తర్వలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలి.కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరితమైన 420 హామీలు ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో గెలుపొందారులి.జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను డిపాజిట్ రాకుండా వారిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు,విస్నూర్ మాజీ ఎంపీటీసీ మాటూరి యాకయ్య,విస్నూర్ మాజీ సర్పంచ్ నకిర్త యాకయ్య,విస్నూరు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎండి అప్రోజ్,విష్ణుపూరి కాలనీ బిఆర్ఎస్ అధ్యక్షుడు అల్లమనేని రమేష్ రావు,చీమల బాయి తండా బిఆర్ఎస్ అధ్యక్షుడు జరుపుల కోటి,విస్నూరు గ్రామ ఇంచార్జ్ లు దొంతమల్ల గణేష,సంగి పరశు రాములు,వెన్నమనేని రమేష్ రావు,నాయకులు బేజాడి సురేష్,ఆరూరి పరుశురాములు,లాకావత్ నాగరాజు,అడ్డూరి భూపాల్ రావు,తాటిపాముల భద్రచారి, చలపతిరావు,బాలగాని నాగరాజు, బొమ్మిశెట్టి ముత్యాలు,ఆరూరి సోమయ్య,లాకావత్ సోమన్న,లాకావత్ నరసింహ,నకిర్త కిరణ్ కుమార్,పాశం శ్రీనివాస్, బాలగాని చిన్ని, నార్లపురం వెంకటేష్,పొలాస అంజయ్య, పూజారి ఆనంద్, మహేందర్,అవిరినేని ప్రవీణ్ రావు గ్రామ సీనియర్ యువజన సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.



## ఆరెకుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా స్వాగత్



కమలాపూర్ అక్టోబర్ 01 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలంలోని దేశరాజు పల్లి గ్రామంలో చత్రపతి శివాజీ ఆరె కుల సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గువ్వాడి స్వాగత్, ఉపాధ్యక్షులు కాందుర్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కాందుర్ల శ్రీనివాస్, కోశాధికారి నాగుర్ల రామయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన స్వాగత్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో ఆరె కుల సంక్షేమ సంఘం నుండి ముందు ఉంటామని గ్రామ అభివృద్ధి కి చత్రపతి శివాజీ ఆరె కుల సంక్షేమ సంఘం తోచిన సాయం అందజేస్తుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా అన్ని కుల సంఘాలు ముందుకు రావాలన్నారు.

## టీ షర్ట్స్ బహుకరణ



కేసముద్రం,అక్టోబర్ 1: కేసముద్రం సబ్ డివిజన్ లో విద్యుత్ శాఖ ఏడీఈ మచ్చ ఐలయ్య, ఏఈ రాజు,కర్ణాకర్ సబ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఉద్యోగులకు దసరా కానుకగా బుధవారం టీజీ ఎన్పీడీసీఎల్ కేసముద్రం సబ్ డివిజన్ టీ షర్ట్స్ బహుకరించారు. ఈ సందర్భంగా ఏడీఈ ఐలయ్య, ఏఈ రాజు మాట్లాడుతూ కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలో గల విధ్యుత్ వినియోగ దారులకు దసరా శుభాకాంక్షలు తెలియ చేస్తూ విధ్యుత్ ప్రమాదాలపై జాగ్రత్త వహించాలని ఎటువంటి విద్యుత్ సమస్యలున్న తెలియజేస్తే మా సిబ్బంది మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. వర్షాకాలంలో తడిసిన విద్యుత్ స్తంభాలను తాకకూడదని,బట్టలు ఆరవేయుటకు ఇనుప తీగలను వాడకుండా నూలు తాడు వాడాలని, బోర్ బావుల వద్ద మోటార్ కి ఎర్త్ తప్పని సరిగా చేసుకుంటూ ఐ ఎస్ ఐ మార్క్ ఉన్న విధ్యుత్ పరికరాల్ని వాడాలని సూచించారు. విధ్యుత్ ని ఆదా చేయండి మా సంస్థ కి సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ ఐ, ఎల్ ఐ, ఎల్ ఎం, ఏ ఎల్ ఎం, జేఎల్ఎం,కట్టర్స్,స్పాట్ బిల్లర్స్ పాల్గొన్నారు.

## అమ్మవారి హారం నగదు రూ.70,116 అందజేసిన రామడుగు ధర్మాచారి



కేసముద్రం,అక్టోబర్ 1: గత సంవత్సరం స్థానిక ఆర్యవైశ్య భవన్ నందు దుర్గామాత శరన్నవరాత్రి వేడుకలు నిర్వహించగా, దుర్గామాత అమ్మవారి హారం వేలం పాటలో కేసముద్రం విలేజ్ కు చెందిన రామడుగు ధర్మచారి పాల్గొని రూ.70,116 లకు అమ్మవారి హారాన్ని కైవసం చేసుకున్నారు.ఈ మేరకు ధర్మాచారి బుధవారం రూ.70,116 ల నగదును నిర్వాహకులకు అందజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు సిద్ధం కావాలి




**- సిపిఐ జిల్లా ఎన్నికల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారధి పిలుపు**

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 01, మేజర్ న్యూస్(సూర్య): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా అత్యవసర ఎన్నికల సమావేశం బుధవారం వీరభవన్ లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కట్టబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ రాబోతున్న ఎంపీటీసీ జడ్పిటిసి గ్రామపంచాయతీ ఎన్నికలకు జిల్లాలోని కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు ముఖ్యంగా ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో సయోధ్యకుదురుచుకొని ముందుకు పోయామన్నారు వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ సయోధ్య కై చర్చలు జరుగుతున్నాయన్నారు ఈ ఎన్నికల్లో కార్యకర్తలు పూర్తిస్థాయిలో ఎన్నికలకు సన్నద్ధం కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మలిదశ తెలంగాణ ఉద్యమం మానుకోట జిల్లా ఉద్యమం అనునిత్యం మానుకోట ప్రజా ఉద్యోగ కార్మిక రైతాంగ విద్యార్థుల సమస్యలపై అనునిత్యం పోరాడుతున్నామని సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి కోరారు నిత్యం ప్రజల కోసం ఉద్యమించే సిపిఐ అభ్యర్థుల కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి అజయ్ సారధి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి కట్టెబోయిన శ్రీనివాస్ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ నాయకులు పెరుగు కుమార్ కట్లోజు పాండురంగ చారి చింతకుంట్ల వెంకన్న వరిపల్లి వెంకన్న కరణం రాజన్న నెల్లూరు నాగేశ్వరరావు తండ సందీప్ చొప్పరి శేఖర్ సారిక శ్రీనివాస్ మారగాని బాలకృష్ణ జంపాల వెంకన్న తురక రమేష్ బైస స్వామి మాలోతు రవీందర్ వీరవెల్లి రవి కొమ్ము నారాయణ తూటి వెంకటరెడ్డి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



# కొమరం భీమ్ వర్ధంతిని విజయవంతం చేయండి

**- తుడుందెబ్బ ఎటిఎఫ్ పిలుపు**

కొత్తగూడ, అక్టోబర్ 01 (మేజర్ న్యూస్(సూర్య): ఆదివాసీల ఆశా జ్యోతి అడవి బిడ్డల విముక్తి ప్రదాత జల్, జంగల్,జమీన్ కోసం పోరు బావుట ఎగిరేసి ఆదివాసీ జాతి తెగలకు నాయకత్వం వహించి రాజ్యాంగం లో అటవీ తె గలకంటూ ప్రత్యేక ప్రాంతం,హక్కులు, చట్టాలను,భూ భాగం సాధించి పెట్టి వీర మరణం పొందిన కీ,శే "లు కొమురం భీమ్ 85 వ వర్ధంతి ని కొత్తగూడ మండల కేంద్రం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ,ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ (ఎ టిఎఫ్ )మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ వర్ధంతి కార్యక్రమం ను మండలం లోని ప్రతి గూడెం లో ఘనంగా జరుపు కొని కొత్తగూడ జరిగే కార్యక్రమం కు తరలి వచ్చి విజవంతం చేయాలనీ ఈ రోజు కొత్తగూడ మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ ఆవర్ణం లో ఏర్పాటు చేసిన సమావేశం లో మండల అధ్యక్షులు ఈక విజయ్ కుమార్ పిలపునిచ్చారు సమావేశం లో సిడం రమేష్,వజ్జ జయందర్, కుంజ రాంబాబు,గొంది వెంకన్న,కుంజ కృష్ణ.లు పాల్గొన్నారు.



# కొడకండ్ల గ్రామ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

**– మాజీ మార్కెట్ చైర్మన్ పేరం రాము**



కొడకండ్ల,అక్టోబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల,గ్రామ ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము ఈ సందర్భంగా కొడకండ్ల గ్రామ ప్రజలు ప్రశాంత వాతావరణంలో దసరా పండుగ వేడుకలు జరుపుకోవాలన్నారు.దసరా పం డుగ శక్తి ఆరాధనకు సంకేతమని, ఈ రెండు పండుగలు ప్రజలందరికీ ఆనందం, సౌఖ్యం, ఐకమత్యం కలిగించాలని ఆకాంక్షించారు. తొమ్మిది రోజుల పాటు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆట, పాటలతో దిగ్విజయంగా జరుపుకున్నారని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



పాలకుర్తి అక్టోబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండలం వావిలాల గ్రామంలో 1996 -97 7వ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది పూర్వ విద్యార్థులందరూ కలిసి వారికి పాటలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య హాజరయ్యారు.ఉపాధ్యాయులు గంట సోమనర్సయ్య,కొనుకుటి చంద్రకళ శంకర్ రెడ్డి,గుంటుక భిక్షం, పూర్వ విద్యార్థులు పొడిచెట్టి వెంకన్న,చింతకుంట రమేష్,ఎండీ సలాం,గంట కిషోర్,కోలశేఖర్,చిక్కుడు సమ్మయ్య,చింతకుంట్ల ప్రవీణ్ దుబ్బ నవీన్, మహంకాళి శ్రీనివాస్, గుమ్మడిరాజు, జ్యోతి సుజాత, కన్య పద్మ అహల్యలు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

**- బిటియు డబ్ల్యూ జే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్ కే సల్మాన్ పాష**



కొత్తగూడ,అక్టోబర్ 01 (మేజర్ న్యూస్ (సూర్య): కొత్తగూడ మండల ప్రజలకు టీ యు డబ్ల్యూ జే (ఐ జే యు) కొత్తగూడ మండల అధ్యక్షుడు ఎస్ కే సల్మాన్ పాష దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొత్త గూడ మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో దసరా పండుగ వేడుకలు జరుపు కోవాలన్నారు.మనిషి తనలోని చెడు మీద నిత్యం పోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాధించాలనే జీవన తాత్వికతను విజయ దశమి మనకు తెలియజేస్తుందన్నారు.దసరా రోజు శుభసూచకంగా పాలపిట్టను దర్శించి జమ్మి వృక్షానికి పూజ చేసి,జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం ఆచారమని గుర్తు చేశారు.మండల ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉందని,పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా దసరా పండుగ ప్రజల నడుమ సామాజిక సామరస్యం వెల్లువిరుస్తుందనీ ఈ సందర్భంగా వారు అన్నారు.

# మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనం ఇస్తున్న శ్రీ వాసవి కనకా పరమేశ్వరి

- పదవ రోజు అమ్మవారికి ఘనంగా పూజలు
- మహిషాసుర మర్దిని  అవతారంలో భక్తులకు దర్శనం
- ప్రతిరోజు సుమారు 200 మంది మహిళలతో లలిత పారాయణం



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 01, మేజర్ న్యూస్(సూర్య):  శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసర శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి మహోత్సవాలు బుధవారం నాడు తో పదవ రోజుకు చేరుకున్నాయి. తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ. పదవ రోజు శ్రీ మహిషాసుర మర్దిని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ప్రతీరోజు ఒక్కో అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.







# సద్దుల బతుకమ్మ సంబరాలు జరుపుకున్న ఉపాధ్యాయునిలు

దేవరుప్పుల అక్టోబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య):పహల్గాంలో బతుకమ్మ ఆడిన ఉపాధ్యాయునిలు మంగళవారం జనగామ చేరుకుని సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా చేసుకున్నారు. తెలంగాణ పూల పండుగ బతుకమ్మ పండుగను ఒకే సంవత్సరం రెండు వేరు వేరు ప్రదేశాలలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. భూతల స్వర్గమైన జమ్మూ కాశ్మీర్లో మన తెలంగాణ పూల పండుగను వారికి పరిచయం చేయడం, మన సంస్కృతి సంప్రదాయాలను వారికి వివరించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పహల్గం సంఘటన తర్వాత ఇంకా భయానిక పరిస్థితులు నెలకొన్న జమ్ము కాశ్మీర్లో పర్యటించడం చాలా సాహసం అన్నారు. జమ్ము కాశ్మీర్లో చాలా ప్రదేశాలలో ఆంక్షలు ఉన్నప్పటికీ అక్కడ ప్రకృతి సౌందర్యాలను, కాశ్మీర్ లోయలను, హిమాలయ పర్వతాలను సందర్శించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. సముద్ర మట్టం నుండి 5300 అడుగుల ఎత్తులో ఎత్తైన కొండపై నెలకొని ఉన్న శక్తిపీఠం శ్రీ వైష్ణో దేవి ఆలయంను సందర్శించడం మా పూర్వ జన్మ సుకృతం అని, అమ్మవారి దర్శనం కోసం మా పిల్లలు కూడా 10 కిలోమీటర్లు గుట్టలు ఎక్కుకుంటూ పాదయాత్ర చేయడం, తర్వాత గుర్రాల మీద వెళ్లడం నిజంగా సాహసయాత్రగా చెప్పవచ్చు. దేశ రక్షణ కోసం బార్డర్ లోనీ కార్గిల్ సెక్టార్ లో ఉండి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న మన  సైనికులను కలిసి వారికి సెల్యూట్ చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. మనకు స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా కేవలం గత సంవత్సరం నుండి మాత్రమే మన జెండా ఎగురుతున్న లాల్ చౌకును సందర్శించడం ఒక భారతీయునిగా గర్విస్తున్నామని, లాల్ చౌక్ లో మన జెండా ముందు నిలబడి వందనం చేయడం భారతీయులుగా మేము చేసిన అదృష్టమని, దాదాపు అన్ని ప్రదేశాలు మన దేశ కంట్రోల్ లో ఉన్నప్పటికీ, ఇంకా మన ఆధీనంలో లేని పాక్ ఆక్రమిత కాశ్మీర్ కూడా మన సొంతం కావాలని వారు కోరారు. ఇప్పటికీ పహల్గామ్ లో హిందువులన్న, హిందూ సంప్రదాయాలన్నా అక్కడి పౌరులలో కొంత వ్యతిరేకత ఉందనీ, కావున మమ్మల్ని జాగ్రత్తగా ఉండాలని చాలామంది మమ్మల్ని సూచించారు. కావున మమ్మల్ని బొట్టు పెద్దగా కాకుండా చిన్నగా పెట్టుకోవాలని, చీరలు గాకుండా చుడీదార్లు వేసుకోవాలని, పెహల్గామ్ వాసులు నమాజ్ చేసే సమయంలో మన బతుకమ్మ పాటలు బంద్ చేయాలని అక్కడి సైనికులు మాకు కొందరు ఫోన్ ద్వారా తెలిపారు.  మమ్మల్ని చూసి మీరు ఎవరు భయపడవద్దని హిందూ ముస్లిం భాయి భాయి అనీ మీ సంప్రదాయాన్ని మేము కూడా గౌరవిస్తున్నామని తెలిపి మన బతుకమ్మ పాటలకు వారు కూడా వారికి వచ్చిన స్టైల్ లో స్టెప్పులు వేశారు. జమ్మూ కాశ్మీర్లో మొట్టమొదటిసారిగా మన బతుకమ్మ ఆడటం మేము చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామని ఈ అవకాశం కల్పించిన కింగ్ హిల్స్ టూర్ మేనేజర్ మార్కా రోహిత్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ టూర్ లో మన దేవరుప్పుల మండలం నుండి బుర్ర రమేష్ లలిత శివగారి కిరణ్ కుమార్ రజిని గైని శంకర్ ఉపేంద్ర పసునూరి సోమరాజు మంజుల దేశ బోయిన రామన్న గీతాంజలి దోసపాటి శ్రీనివాస్ శ్రీలక్ష్మి ఉప్పుగల్లా శ్రీనివాస్ విజయలక్ష్మి రాగి సురేష్ కవిత మరియాల రమేష్ మంజుల పాశికంటి యాదగిరి సుజాత బుక్క ప్రవీణ్ రుక్మిణి బిట్ల మల్లేశం జయశ్రీ విజయ్ ఉమాదేవి నరేంద్ర చారి లత అజ్మీర బీమా సరిత అజ్మీర ఈర్య సుహిత దంపతులు పాల్గొన్నారు.





## ఆయుధ పూజ మరియు వాహన పూజ నిర్వహించిన ఏ.ఆర్ డిఎస్పీ








మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 01, మేజర్ న్యూస్(సూర్య): విజయదశమిని పునస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని సాయుధ దళ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూజలో  మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్,విజయప్రతాప్, టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,రూరల్ సీఐ సరవయ్య,ఆర్.ఐలు అనిల్, సోములు, భాస్కర్, నాగేశ్వర్రావు, అధికారులు సిబ్బంది తొ పాల్గొని  ఆయుధలకు మరియు వాహనలకు పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా డిఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రతి సంవత్సరం దసరా పండగ ముందు ఆయుధ పూజ నిర్వహించడం సంప్రదాయంగా వస్తుందని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం జరుగుతుందని అన్నారు,  సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసు విభాగం నిరంతర కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా  ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ తరపున పోలీస్ సిబ్బందికి, ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## శరన్నవరాత్రి వేడుకలలో ప్రత్యేకపూజలు నిర్వహించిన చిర్ర శ్రీను దంపతులు



నెల్లికుదురు అక్టోబర్ 1 మెజర్ న్యూస్(సూర్య) దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగాఅంగరంగ వైభవంగా వేద పండితులు కపిలవాయి నరసింహమూర్తి( నాచి) వేద మంత్రాలతో  పూజలు అందుకుంటున్న అమ్మ వారికి బుధవారం నైనాలలోని దుర్గాభవాని మండపంలో చిర్రశ్రీనుదంపతులుఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిర్రా లక్ష్మి, పెరుమాండ్ల ఉపేందర్, బత్తిని అజయ్ కుమార్, ఓర్సు సమ్మయ్య, ఉన్నారు